వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 21, అక్టోబర్ 2023 16 పేజీలు


## మొదటి దశ ఈవీఎం ర్యాండమైజేషన్ పూర్తి

**- కలెక్టర్ సిక్తపట్నాయక్**



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:* పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం ర్యాండమైజేషన్ పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అదికారి కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్‌మిశ్రా ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు..

16లో..

## క్రమబద్ధీకరణతో... సరి..



2లో..

- 70 రోజులు గడుస్తున్నా అందని వేతనాలు
- అర్ధాకలితో అలమటిస్తున్న చిరు ఉద్యోగులు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

*ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ*

ఏళ్ళనాటి కల నెరవేరినా .. కొత్త ఉద్యోగంలో చేరి రెండు నెలలు పూర్తయిన నయా పైసా చేతికి రాక తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. పండగ పూట చిరుద్యోగుల కడుపులు మాడ్చుకోవాల్సి న దుస్థితి దాపురించింది. వారంతా ఒకప్పుడు గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్‌ఏ). సర్వీస క్రమబద్ధీకరణతో ఎంతో సంబురపడ్డారు. తీరా ఆ సంతోషం ఇప్పుడు కనిపించకుండా పోతోంది. ప్రభుత్వం ఆయా శాఖల్లో సర్దుబాటు చేసి 70 రోజులు గడిచినా వేతనాలు చేతికి అందక కుటుంబ పోషణకు పడరాని పాట్లు పడుతున్నారు. ఇంటి అద్దె చెల్లించలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా 67 ఏళ్ళకు పైబడిన వీఆర్‌ఏ కుటుంబాల నుండి వారసులుగా చదువుకున్న వారైతే ఆయా విద్యార్థులను బట్టి జూనియర్ అసిస్టెంట్ రికార్డు అసిస్టెంట్ ఇతర హోదాల్లో సర్దుబాటు చేయనున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొని ఉంది. 70 రోజులు గడిచిపోతున్నా నేటికి వీరికి ఎక్కడ ఉద్యోగ బాధ్యతలు సర్దుబాటు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ఫలితంగా వీరు విధి నిర్వహణ బాధ్యతలు ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా తయారైంది. వీరికి సైతం 70 రోజులు గడిచిపోతున్న వేతనాలు అందించకపోతుండడంతో పండుగ పూట పస్తులు ఉండాల్సి న దుస్థితి...

## ప్రజల్లో ఆదరణలేని... కాంగ్రెస్



16లో..

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఈ పథకాలు ఉన్నాయా?

**-చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:* కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఎలాంటి ఆదరణలేదని కేవలం ఎన్నికలను ఉద్దేశించే కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో లేని కొత్త పథకాలను సృష్టించి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం హన్మకొండ బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోంమంత్రి మహమ్మద్‌అలీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చీఫ్‌విప్ మాట్లాడుతూ చారిత్రాత్మక నగనారికి వచ్చినటువంటి కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ మరోసారి బిఆర్‌ఎస్ పార్టీపైన కేసిఆర్ పైన అనేక అబండాలు వేస్తూ, మరొకసారి బిజెపి బిఆర్‌ఎస్ ఒక్కటేనని పసలేని ప్రకటనలు అవాస్తవాలు పొంతనలేని ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఎన్నికల షెడ్యూల్ డిక్లేర్ అయినప్పటి నుంచి అభ్యర్థులే ప్రకటించలేని నిస్సహాయ స్థితిలో కాంగ్రెస్, బిజెపి ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి జిల్లా నుంచి ఒక్కొక్క ముఖ్యమంత్రి అభ్యర్థిగా పోటీ పడుతున్నారని ఎన్నికలు వచ్చినప్పుడు వారికి ఇవన్ని గుర్తుకు వస్తాయని హేళన చేశారు. నిరంతరం ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిషలు కష్టపడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అవలంభిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..

## సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

2లో..

- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



*ములుగు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :* తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బ్రతుకమ్మ పండుగని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్రతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించారు. బ్రతుకమ్మ ఉత్సవంలో మహిళా ఉద్యోగులు వివిధ రూపాల్లో అలంకరించిన బతుకమ్మలతో పాటలు పాడి, ఆడి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ బ్రతుకమ్మ అంటే ఒక శక్తి అని పూల ద్వారా పూజిస్తూ తెలంగాణలో బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ప్రతి రోజు మహిళలకు ఒక పండుగ రోజు కావాలని ఆమె తెలిపారు. అదే విధంగా స్వీప్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలకు ఓటు హక్కు గురించి అవగాహన కల్పించారు. మహిళా ఉద్యోగులు తమ ఓటు హక్కు..

## అమరవీరుల త్యాగాలు..... చిరస్మరణీయం

8లో..




**ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పి**

*మహబూబాబాద్, అక్టోబర్20, ప్రభాతవార్త* దేశ రక్షణలో అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జిపాటిల్‌లు అన్నారు. నేడు అమరవీరుల సంస్మరణ దినోత్స వం సందర్భంగా శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి నెహ్రూసెంటర్ వరకు కోవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతి సంవత్స రం అక్టోబర్ 21న పోలీస్‌ల అమరవీరలు సంస్మరణ దినోత్స వాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ రక్షణకోసం ఆహర్నిశలు పాటుపడే సైనికులను...

## కవర్ కట్ చేసి, డబ్బులు కొట్టేసి...

**బ్యాంకు ఆవరణలో చోరీ**

8లో..

*గూడూరు (కొత్తగూడ), అక్టోబర్ 20, ప్రభాతవార్త* బ్యాంకు ఆవరణలో ఓ మహిళ చేతిలో ఉన్న ప్లాస్టిక్ కవర్‌ను కట్ చేసి అందులో ఉన్న

# ముగిసిన ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం శుక్రవారం సాయంత్రం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, రిటర్నింగ్ అధికారులు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది సమక్షంలో పూర్తి ఆన్‌లైన్ విధానం ద్వారా బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్‌ల కేటాయింపు (ర్యాండ మైజేషన్ ప్రక్రియ) పూర్తయ్యిందని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లా డుతూ జిల్లాలోని మూడు నియోజక వర్గాలకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీప్యాట్స్,



కేటాయింపు ప్రక్రియ పూర్తిచేశామని శనివారం ఉదయం పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ నియోజకవర్గాల పరిధిలోని స్ట్రాంగ్ రూమ్‌లకు పోలీస్ భద్రత మధ్య తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్ని కలకు సంబంధించి ప్రతీ నియోజకవర్గ కేంద్రం పరిధిలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, టోల్‌ఫ్రీ 1950లకు ఎన్ని లకు సంబంధించి ఏదైనా సమ స్యలు, ఫిర్యా దులు ఉంటే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈకార్య క్రమంలో మూడు నియోజక వర్గాల రిటర్నింగ్ అధి కారులు (అదనపు కలెక్టర్) రోహిత్ సింగ్, మురళీకృష్ణ, రామ్మూర్తి, సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, కాంగ్రెస్ పార్టీ నుంచి రవి, బీజేపీ పార్టీనుంచి రాజశేఖర్, సీపీఎం నుంచి జోగు ప్రకాష్, బీఆర్ఎస్‌నుంచి రావెల రవి, టీడీపీనుంచి శ్రీధర్, బీఎస్‌పీ జె.కుమార్, ఎన్నికల విభాగం సిబ్బంది, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బ్రతుకమ్మ

**మొదటి పేజీ తరువాయి :**

ఓటు హక్కు గురించి అవగాహన కల్పించారు. మహిళా ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడమే గాక కుటుంబ సభ్యుల ఓటు హక్కును కూడా వినియో గించుకునేలా చూడాలని అన్నారు. ఓటు అనేది మన చేతిలో వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపు కుంటున్న బతుకమ్మ సంబు రాలను ఈ సారి కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆడుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.ఎస్ వెంకన్న, ఆర్డీఓ కె. సత్యపాల్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, డిడబ్ల్యూఓ ప్రేమలత, టిఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు, కోశాధికారి లాలు నాయక్, మహిళా



విభాగం అధ్యక్షురాలు చైతన్య, కార్యదర్శి మేఘన, జిల్లా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణతో సరి

**మొదటి పేజీ తరువాయి :**

జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొని ఉంది. 70 రోజులు గడిచిపోతున్నా నేటికి వీరికి ఎక్కడ ఉద్యోగ బాధ్యతలు సర్దుబాటు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ఫలితంగా వీరు విధి నిర్వహణ బాధ్యతలు ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా తయారైంది. వీరికి సైతం 70 రోజులు గడిచిపోతున్న వేతనాలు అందించకపోతుండడంతో పండుగ పూట పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొంది. ఇది సర్దుబాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ స్పెషల్ సెక్రటరి కే.రామకృష్ణారావు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అందులో రెవెన్యూ శాఖలో 680, పురపాలక శాఖలో 159, ఇరిగేషన్ శాఖలో 1051, మిషన్ భగీరథలో 432 పోస్టులను సర్దుబాటు చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఆగష్టు 10న ఈఆర్‌ఏలను ఆయా శాఖల్లో సర్దుబాటు చేస్తూ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. కేటాయించిన శాఖల్లో సంతోషంగా చేరిన వారిని ఇంకా ఉద్యోగులుగా గుర్తించడం లేదు. విధుల్లో చేరి 70 రోజులు పూర్తయినా ఉద్యోగ గుర్తింపు సంఖ్య కేటాయించకపోవడం వారంతా అయోమయంలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల సర్వీసును క్రమబద్ధీస్తూ వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తూ ఆగష్టు 8న జీవో నెంబర్ 81ను విడుదల చేసింది. ఈ మేరకు విద్యార్హతలను బట్టి జూనియర్ అసిస్టెంట్ మొదలుకొని రికార్డు



అసిస్టెంట్, సబార్డినేట్‌లు, దిగువస్థాయి గ్రేడ్ కలిసిన ఉద్యోగులను ఎంపిక చేస్తూ ఆగష్టు 10న నియామక ఉత్తర్వులు సైతం జీవో చేసింది. డిగ్రీ, పీజీ అర్హతలు ఉన్నవారికి జూనియర్ అసిస్టెంట్‌లుగా, పదో తరగతి, ఇంటర్ అర్హత ఉంటే రికార్డు అసిస్టెంట్‌లుగా, తొమ్మిదవ తరగతి అంతకంటే తక్కువ తరగతి, నిరక్ష రాస్యులకు లాస్ట్ గ్రేడ్ సర్వీసు ఉద్యోగాల్లో సర్దుబాటు నియ మించాలని, వారికి జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, ఆఫీసు సబార్డినేట్, చైన్మెన్లుగా సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. హై కోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో అధికారులు హడావుడిగా నియామక పత్రాలు అందజేయడం అప్పట్లో విధుల చేరికపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. అన్ని శాఖల వారికి ఒక చోట పిలిచి రిలీఫ్ ఉత్త ర్వులను ఇచ్చిన రోజునే కొత్త స్థానాల్లో చేరినట్లుగా సమ్మతి పత్రాలు రాయించుకున్నారు. తాజా పరిణామాలతో పూర్వ వీఆర్వోలుగా ఉన్నారు. వతనాలు రాకపోవడం ఒక సమస్య అయితే, ఎంపాయి ఐడీని కేటాయించక పోవడం వారిని మరింత గందరగోళానికి గురిచేస్తుంది. ఇతర జిల్లాల నుండి వచ్చిన వారి పరిస్థితి మరీ దయనీయంగా మారింది. పండుగ పూట తీవ్ర అవస్థలకు గురి కావాల్సిన దుస్థితి నెల కొన్నదని పలువురు వీఆర్ఏలు వాపోతున్నారు.

## బేడ బుడగ జంగాల హక్కులకై పోరాడుదాం

**-బాణాల రాజారాం**

*రామగిరి-ప్రభాతవార్త*

మండలంలోని నవాబుపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాటసమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం ఆదేశాల మేరకు బేడ బుడగ జంగం కాలని కుల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఉపకులాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను,ఇబ్బందులను వివరిస్తూ సమస్యల పరిష్కారం కోసం,హక్కుల కోసం పోరాటాల ద్వారనే సాధించుకుంటామని తెలియజేయడానికే సమావేశం నిర్వహించుకున్నట్లు బేడ బుడగ జంగాల నాయకులు తెలిపారు.రాబోయే తరాలకు మనమంతా పోరాటాల ద్వార సాధించిన హక్కులే వారికి జీవనోపాధిగా ఉంటాయని కాబట్టి ఐక్య ఉద్యమాలతో మనం రాజ్యాంగ పరంగా వచ్చే హక్కులను సాధించుకోవచ్చని తెలియజేసారు.అనంతరం బేడ బుడగ జంగాల నూతన కమిటి నియమించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాటసమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బాణాల రాజారాం దక్కలి,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గద్దం



మారుతి,నియోజకవర్గ అధ్యక్షులు తూర్పాటి సారయ్య,ఉపాధ్యాలు చట్ల సారయ్య,ప్రధాన కార్యదర్శిగా పత్తి దామోదర్,కార్యవర్గ సభ్యులుగా ఐలయ్య,కుమారస్వామి మరియు రామగిరి మండల కమిటి పాల్గొన్నారు.

## ఈవియం, వివిప్యాట్‌ల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

*మహబూబాబాద్, అక్టోబర్20, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశానుసారం ఈవియం, వివిప్యాట్‌ల మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక, సహాయ ఎన్నికల అధికారి ఎం.డేవిడ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమక్షంలో మొదటి రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి అట్టి ప్రక్రియననుసరించి జిల్లాలోని రెండు నియోజక వర్గాలకు పోలింగ్ కేంద్రాల సంఖ్య ఆధారంగా ఈవియం, వివిప్యాట్‌లను కేటాయించనైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా నల్ల

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



పెద్దపల్లి నియోజక వర్గం కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన దిలీప్ గత కొన్ని రోజుల క్రితం ఆక్సిడెంట్ జరిగి కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ కాగా, వారు ఆసుపత్రి బిల్లు కట్టలేని పరిస్థితి ఉందని, బిల్ కట్టలేక 3 రోజుల నుంచి ఆసుపత్రిలోనే ఉంటున్నారని నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డికి సమాచారం ఇచ్చారు. దీంతో స్పందించిన ఆయన డాక్టర్లతో మాట్లాడి 10వేల రూపాయల బిల్ కట్టి అలాగే మిగతా బిల్ డిస్కౌంట్ చేయించి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వారు ఆపదలో ఉన్న సమయంలో అండగా నిలిచిన నల్ల మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎల్లవేళలా రుణ పడి ఉంటామని పేర్కొన్నారు.

## దుర్గాదేవి మండపంలో సామూహిక చండీయాగం

*రామగిరి-ప్రభాతవార్త*

రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆరవరోజు పురస్కరించుకొని సరస్వతి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొండవేణ ఓదెలు యాదవ్ దంపతులు,ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనావాస్ గౌడ్ దంపతులు,మట్ట కనకేష్ దంపతులు మరియు భవాని మాల ధరించిన భక్తులు సామూహికంగా కలిసి పురోహితులు సముద్రాల శ్రీనివాస చార్యులు గారిచే మహా చండీయాగం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,రైతులకు పంటలు బాగా పండి వారు సంతోషంగా ఉండాలని అమ్మవారికి నిత్యం పూజలతో పాటు నైవేద్యాలు,దీపారాధన,కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సర్పంచ్ తెలిపారు.అనంతరం మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలోపాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు గద్దల శంకర్,కొండవేణ ప్రభాకర్,వేగోళపు కాంత్,అనిల్,తేజ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**సిబ్బంది నిర్లక్ష్యమే ప్రాణం తీసిందా?**

**మంగపేట అక్టోబర్20, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని కమలాపురంలో తీవ్ర విషాధం నెలకొంది విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందారు. మోటర్‌కి విద్యుత్ సరఫరా కావడం లేదని ట్రాన్స్ ఫార్మర్ వద్ద లైన్‌ను బంద్ చేసి ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్ళి వైర్లు పట్టుకున్న క్రమంలో ఒక్క సారిగా షాక్ కొట్టడంతో కమలాపు ం గ్రామానికి చెందిన దిడ్డి సాంబయ్య(63) అక్కడికక్కడే మృతి చెందారు. శుక్రవారం మధ్యాహ్నం కమలాపురం శివారులో దిడ్డి సాంబయ్య అనే రైతు తన వ్యవసాయ పొలంలో నీళ్ళు కడదామని వెళ్ళడంతో అక్కడ మోటర్లు తిరగడం లేదని ప్రక్కనే ఉన్న ట్రాన్ ్ర ఫార్మర్ వద్దకు వెళ్ళి చూడగా అక్క ఫీజు పోయిందని గమనించిన సాంబయ్య ట్రాన్స్ ఫార్మర్ వద్ద లైన్ ఆపివేశారు అయితే ఆరైతు త్రీఫేస్ లైన్‌లు బంద్ అయ్యిందా లేదా అని గమనించకుండా పైకి ఎక్కి వైర్లు పట్టు కోవడంతో అతనికి షాక్ కొట్టింది అక్కడిక్కడే మృతి చెందారు. గతంలో ఒక లైన్ స్పార్క్ వస్తుండటంతో దానిని విద్యుత్ శాఖకు సంబందించిన వారు దానిని డైరెక్ట్ చేశారని అయితే తన పంట పొలం ఎండి పోతుందనే ఆవేదనతో దానిని పట్టించుకోని సాంబయ్య లైన్ ఆపాను అనుకుని డైరెక్ట్‌గా ఉన్న దానిని చూసుకోకుండా లైన్ ఆపి వైర్లను పటుకున్నారని స్థానిక రైతులు తెలుపుతున్నారు. విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యమే ఒక రైతు ప్రాణం తీసింది. మృతునికి భార్యా విజయ, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# కాంగ్రెస్‌లో పలువురి చేరిక



**చెన్నారావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త**
మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో బిఆర్ఎస్, బిజెపి నుండి పలువురు నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలోచేరిన వారిలో బాషబోయిన మహేందర్, జనార్దన్, పానుగంటి కొమురయ్య, కర్రె మురళి, అలువాల లక్ష్మీనర్సయ్య, అలువాల సుధాకర్‌లు ఉన్నారు. వీరికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్యగోపాల్‌నాయక్, జిల్లా కార్య దర్శి మొగిళివెంకట్‌రెడ్డి, క్లస్టర్ బాధ్యులు బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ‌న ప్రెసిడెంట్ సర్పంచ్ సిద్దెన రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జినుకల కనుకమల్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమీరోద్దిన్, తూటి రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, చిప్ప లక్ష్మణ్, చిప్ప ఈశ్వర్, బాషబోయిన వెంకటేశ్వర్లు, బిక్షపతి, గంధం బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో పలువురు చేరిక



**చెన్నారావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త**
మండలంలోని పుల్లయ్యబోడు తండాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 కుటుంబాలు అధికార బిఆర్ఎస్‌లో శుక్రవారం చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారిలో గుగులోతు దేవా, గుగులోతు రమేష్, భూక్య చందులాల్, లావుడ్య కిషన్‌తో పాటు మరికొంత మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమ్మునాయక్, రైతుసమన్వయ సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, గ్రామ అధ్యక్షులు అజ్మీర బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ అజ్మీర బాలాజీ, మాజీ సొసైటి డైరెక్టర్ అజ్మీర రాజు, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# లింగగిరిలో క్రికెట్ పోటీలు ప్రారంభం



**చెన్నారావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త**
మండలంలోని లింగగిరి గ్రామంలో శుక్రవారం మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. బాపునగర్ గ్రామ సేవాలాల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీలను దోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ యువకులు ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిళివెంకటరెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెల రమేష్, సర్పంచ్ భద్రునాయక్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చిందం కుమార్, చెన్నారావుపేట, నెక్కొండ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, రావుల మహిపాలరెడ్డి, సప్పిడి సాగర్, చీకటి చిన్న, రాజు, సప్పిడి నరేష్, మంద సోములు తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల టాటా ఏసీ వాహనం బోల్తా



**అక్టోబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్ :**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం వరంగల్ నుండి తొర్రూరు వైపు కూరగాయల లోడుతో వస్తున్న టాటా ఏసీ వాహనం రాయపర్తికి రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. టాటా ఏసీ వాహనంలో ఉన్న ముగ్గురికి గాయాలు అవ్వడంతో స్థానికులు హాస్పిటల్‌కు తరలించారు.

# దొంగతనం కేసులో నిందితుడికి 8నెలల జైలు శిక్ష

**చెన్నారావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త**
చెన్నారావుపేట మండలంలో 2013 నుంచి వరుసగా దొంగతనాలు జరుగుతున్న క్రమంలో లింగగిరి గ్రామంలో మల్లం వేణు ఇంట్లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తికి నర్సంపేట జుడీసియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ రెండు కేసుల్లో కలిపి 8 నెలల జైలు శిక్ష విధించారు. నెక్కొండ మండలానికి చెందిన దుర్గాల ధర్మరాజు అనే వ్యక్తి మల్లం వేణు ఇంట్లో రాత్రి సమయంలో బంగారం డబ్బులు దొంగతనం చేసి ఆరుబయట పడుకున్న గుగులోతు సునిత మెడలోంచి బంగారు గొలుసు దొంగతనం చేశాడు. బాధితుని తరుపున సాక్ష్యాలను కానిస్టేబుల్ బాదావత్ స్వామి ప్రవేశపెట్టగా ప్రభుత్వ పీపీ కే.రుబీద కేసును వాదించి శిక్ష పడేటట్లు చేశారు. కాగా చెన్నారావుపేట పోలీసులను సీఐ, ఏసీపీలు తిరుమల్‌లు అభినందించారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిక



**నల్లబెల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త**
మండలంలోని అర్వనపల్లి గ్రామపంచాయతీకి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రస్తుత మండల నాయకుడు పొలుదాసరి శ్రీనివాస్, ప్రస్తుత బిఆర్ఎస్ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సిద్ద సురేందర్, సీనియర్ నాయకుడు తిప్పని సంపత్, బొడిగె సాంబయ్య, బొల్ల రమేష్‌లతో పాటు ముచ్చింపులతండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు మాజీ సర్పంచ్ ఆంగోతు పూల్‌సింగ్, బొల్లోనపల్లి గ్రామానికి చెందిన పొలుదాసరి శ్రీనివాస్‌తో పాటు 100మంది కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్‌పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్ద సంతోష్, ఉపసర్పంచ్ మోత్కూరి కుమారస్వామి, గ్రామ యూత్ అధ్యక్షులు రాయుడు సీనియర్ నాయకులు పొలుదాసరి రమేష్, బిక్కనూరి సుమన్ పాల్గొన్నారు.

# కరకట్ట నిర్మాణం సర్వేలేనా..?

**పనులు ప్రారంభించేది ఎప్పుడు**

**బీఆర్ఎస్ నాయకుల మాటలు నీటి మూటలేనా?**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగ్గిళ్ళ సురేష్**



**మంగపేట అక్టోబర్20, ప్రభాతవార్త**
మంగపేట మండలంలో గోదావరి కరకట్ట నిర్మాణం పనులు కలగానే మిగులు తుందని అనేక సార్లు సర్వేలు చేసినా ఉపయోగం లేదని, మళ్ళీ ఎన్నికలు వచ్చే సరికి కరకట్ట గుర్తుకు వచ్చిందని అందుకే మళ్ళీ సర్వేలు మొదలు పెట్టారని ఎన్నికల సమయంలో ఇది మామూలే అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుగ్గిళ్ళ సురేష్ విమర్శించారు.
శనివారం పొదుమ్మూరు సమీపంలో కొందరు అధికారులు వచ్చి సర్వే చేస్తున్నారని పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని వారిని ప్రశ్నించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని పొదుమ్మూరు గ్రామంలో గోదావరి కరకట్ట కట్టడానికి గత 3,4సంవత్సరాలుగా మ్యాపులు పట్టుకుని వచ్చి చూసి సర్వేలు చేస్తున్నారే తప్ప గోదావరి కరకట్ట నిర్మాణాలు చేపట్టడం లేదని పొదుమ్మూరు గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారని సురేష్ తెలిపారు. గోదావరిలో వందలాది ఎకరాలు వ్యవసాయ భూమి కొట్టుకు పోయి గోదావరిలో కలిసిపోయిందని గత 10సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో గోదావరిపై కరకట్ట నిర్మాణం చేపట్టలేదని టెండర్లు వేశారు, 137కోట్లు మంజూరు అయినాయని కరకట్ట కడతామని ప్రతీ సంవత్సరం ప్రభుత్వం చెప్పుంది తప్ప పనులు ప్రారంభించడ ం లేదని ప్రజల మెప్పు కోసం ఎన్నికల సమయంలో ప్రతీ సారి అధికారులు వచ్చి చూసి వెళ్ళుతున్నారని కరకట్ట మాత్రం కట్టడం లేదని పేద ప్రజలు ఏమైతే మాకేంటి మేము రాజభవనాల్లో ఉన్నామని అనే భావనలో తెలంగాణా మంత్రులు ఉన్నారని తెలంగాణా ప్రభుత్వానికి ప్రజల ఓట్లే కావాలని ప్రజల సమస్యలు పట్టవని మంగపేట మండలంలోని పొదుమ్మూరు కరకట్ట నిర్మిస్తామని వచ్చిన అధికారుల చెప్పారని ఎన్ని సార్లు వస్తారని కరకట్ట పనులు మాత్రం మొదలు పెట్టరని పేద ప్రజల కోసం తెలంగాణా ప్రభుత్వం అన్ని అభివృద్ధి పనులు చేస్తున్నామని నాయకులు చెప్పుకుంటున్నారే తప్ప చేసేది ఏమీ లేదని గత 10సంవత్సరాలుగా ఒక్క ధళిత వాడల్లో ఒక్క గ్రామంలోనైనా అభివృద్ధి చేయలేదని, ధళితులపై బీఆర్ఎస్ ప్రభుత్వం అది చేస్తాం ఇది చేస్తామని మానిఫెస్టోల్లో చెప్తారని ఎన్నికలు అయిపోయాక ప్రజల సమస్యలు ఏ ఒక్క తెలంగాణా నాయకులు పట్టించు కోరని ఇది కేవలం నాయొక్క అభిప్రాయం కాదని మండలంలోని ప్రజలందరి అభిప్రాయమన్నారు.




# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని పాలనను పారద్రోలాలి

**-మంథనిలో బిజెపి జెండా ఎగిరేలా కృషి చేయాలి -ప్రతిపక్షం నుండి ఒకరూ పాలక పక్షం నుండి ఒకరూ ఉన్నా రైతుల కష్టాలు పట్టించుకున్న దాఖలాలు లేవు -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి -దామెరకుంటలో 200మంది బిజెపిలో చేరిక**



**కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని నాయకులను పారద్రోలాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి విమర్శించారు. కాటారం మండలం దామెర కుంట గ్రామంలో 200మంది ఇతర పార్టీల కార్యకర్తలు బిజెపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సునీల్ రెడ్డి సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈసందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ..మంథని నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరాలని, ఆదిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సునీల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇన్నెండ్ల కాంగ్రెస్ పాలనలో కనీసం మంథని నుండి కాటారం వరకు రోడ్డు కూడా బాగా లేదని దుయ్యబట్టారు. ప్రతిపక్షం నుండి ఒకరూ పాలక పక్షం నుండి ఒకరూ నియోజకవర్గంలో ఉన్నా రైతుల కష్టాలు పట్టించుకున్న నాథుడే లేదని ఎద్దేవా చేశారు. ప్రజలను పట్టించుకోని నాయకులను తిప్పికొట్టే సమయం వచ్చిందని, ఈసారి ఎన్నికలలో బిజెపిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షుడు గోనె రాజిరెడ్డి, ఎంపిటీసీ, జిల్లా మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తోట శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు నడిగోట శ్రీవాణి, కిసాన్ మోర్చ అధ్యక్షుడు బాసాని రామస్వామి, కార్యదర్శి బొంతల రవీందర్, బూత్ అధ్యక్షుడు కట్టకోల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మేనిఫేస్టోతో ప్రజల నుండి విశేష స్పందన

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు -మహాముత్తారంలో ఇంటింటికి బిఆర్ఎస్ మేనిఫేస్టో కార్యక్రమం**

**మహాముత్తారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మహాముత్తారం మండలకేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు ఆధ్వర్యంలో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ మేనిఫేస్టో కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మేనిఫేస్టోను ప్రజల్లోకి తీసుకుపోయిన సందర్భంలో ప్రజల నుంచి విశేషమైన స్పందన లభించిందని తెలిపారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూ కర్ని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు మార్క రాము గౌడ్, పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంతకుమార్, కాటారం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, మాజీ ఎంపిపి మెంద వెంకటస్వామి, మండల యూత్ అధ్యక్షుడు జైపాల్ నాయక్, మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, సర్పంచ్‌లు ముక్కెర నవీన్ గౌడ్, కొండల్‌రెడ్డి, లక్ష్మీ, ఎంపిటీసీలు వసంత-రూపానాయక్, కోడి అర్జున్, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముదురుకోళ్ల రవి, కాటారం సబ్ డివిజనన ప్రధాన కార్యదర్శి జగన్ నాయక్, ఎస్టీసెల్ డివిజన్ అధ్యక్షుడు ధరంసింగ్, మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీ, మండలంలోని గ్రామ కమిటీ అధ్యక్షులు, గ్రామ యూత్ అధ్యక్షులు, గ్రామ మహిళ అధ్యక్షులు, గ్రామ మహిళ అధ్యక్షురాలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శిగా గుండ్లపల్లి అశోక్

**-నియామకపు పత్రాన్ని అందజేసిన జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్**



**కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం కాటారం మండల ప్రధాన కార్యదర్శిగా మండలకేంద్రానికి చెందిన గుండ్లపల్లి అశోక్‌ను నియమించినట్లు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు బిఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు వారికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, పుట్ట మధు గెలుపు కోసం అహర్నిషలు కృషి చేస్తానని, నియోజకవర్గంలో పుట్ట మధు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్ట మధు గెలువాలని దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో గల దత్తాత్రేయ స్వామి ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ మేనిఫేస్టోతో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలను శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పంతో నూతనంగా రూపొందించిన బిఆర్ఎస్ మేనిఫేస్టోను బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ భారీ మెజారిటీతో గెలువాలని కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో గల దత్తాత్రేయ స్వామి ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మంథని నియోజకవర్గం నాయకులు భూపెల్లి రాజు, వీరగోని కిరణ్ గౌడ్, కుమ్మరి అశోక్, బోడ ఏడుకొండలు, బోడ తిరుపతి, గోమాస మధూకర్, తులిసేగారి రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు దరి చేయకుండా ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**-కాటారం పిహెచ్‌సి వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక -మద్దులపల్లి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం**



**కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

వ్యాధులు దరి చేయకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక అన్నారు. శుక్రవారం మండలంలోని మద్దులపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. బిపి, షుగర్ ఉన్నవారిని గుర్తించి వారికి తగు మందులను పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి కాన్పు చేసుకోవాలని తెలియపరిచారు. సీజన్‌లో వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నీటిని వడపోసి తాగాలని, మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. ఎక్కడా కూడా గుంటలలో నీరు నిల్వకుండా చూసుకోవాలన్నారు. శుక్రవారం ఫ్రైడేను డ్రైడేగా తప్పకుండా చేసుకోవాలని, పూల కుండీలలో నీరు నిల్వ ఉండకూడదని, టైర్లు, కొబ్బరి బోండాలు ఇంటి చుట్టూ ఉండరాదని, దీని వల్ల దోమలు అధికంగా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారిణీ డాక్టర్ మౌనికతో పాటు ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ప్రియాంక, ఏఎన్ఎం నాగరాణి, పార్వతి, సుజాత, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నారాయణ రెడ్డి పరామర్శ

**కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**



కాటారం మండలంలోని దామెరకుంట, విలాసాగర్ గ్రామాల్లో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను శుక్రవారం పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి పరామర్శించారు. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బండం మాధవరెడ్డి గురువారం రాత్రి మరణించగా వారి పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. విలాసాగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అందె సత్యనారాయణ తల్లి కిష్టమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## బిఆర్ఎస్ పార్టీకి చీర్ల బాపు రెడ్డి రాజీనామా

**కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీకి బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చీర్ల బాపు రెడ్డి రాజీనామా చేసినట్లు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..అభివృద్ధి విషయంలో తుంగలో తొక్కి అందరం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈమేరకు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బాపురెడ్డి వెల్లడించారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**-650లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

**కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**



మండలంలోని కొత్తపల్లి, గంట్లకుంట తండాల్లోని గుడుంబా స్థావరాలపై శుక్రవారం పోలీసులు దాడులు చేశారు. 650లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసి గుడుంబా సామాగ్రిని స్వాధీన పర్చుకున్నారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహనాల తనిఖీలను చేపట్టారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభం



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
హన్మకొండలో పూర్తి స్థాయి ఐవీఎఫ్ కేంద్రం ఒయాసిస్ ఫెర్టిలిటీని ముఖ్య అతిథిగా విచ్చేసి వరంగల్ హాస్పిటల్ ఎండీ, సీనియర్ గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.ఎ.నరసింహారెడ్డి గురువారం ప్రారంభించారు. దేశంలో 33వ తేది తెలంగాణలో 12వది వరంగల్‌ఓల రెండోది. అత్యాధునిక ఐవీఎఫ్ ల్యాబ్‌లు, అధునాతన సాంకేతికతతో పురుషులు, మహిళలకు వ్యక్తిగత సంతానోత్పత్తి చికిత్సలను అందించనుంది. ఈ సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ కో ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ దుర్గా జీరావు మాట్లాడుతూ మా లక్ష్యం టైర్ 2, టైర్ 3 గ్రామీణ ప్రాంతాలలో ఉన్న జంటలకు సంతానోత్పత్తి చికిత్సలను అందుబాటులోకి తేవడమేనని చెప్పారు. పదే పదే గర్భస్రావాలతో బాధపడుతున్న మహిళలకు సహాయం చేయడానికి అధునాతన సాంకేతికత అందుబాటులో కలదన్నారు. ఇంప్లాంటేషన్ వైఫల్యాలు ట్యూబల్ అడ్డుపడటం, ప్రసూతి వయసు, పీసీవోఎస్ ఎండోమెట్రియోసిస్ మాతృత్వాన్ని పొందవచ్చునన్నారు. నిరాశతో జీవనం సాగిస్తున్న దంపతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత సురక్షితమైన సామరస్యపూర్వమైన మాతృత్వపు ప్రయాణంలో సహాయం చేయనున్నామని తెలిపారు.

## వాహన తనిఖీలలో లక్ష నగదు స్వాధీనం



అక్టోబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్
వరంగల్ జిల్లా వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై పోలీస్ వాహన తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వస్తున్న ఒక వాహనాన్ని తనిఖీ చేయగా ఒక లక్ష రూపాయల నగదు దొరికినట్లు అట్టి నగదుకు ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు వర్ధన్నపేట ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

## ఉత్సవాల వద్ద అన్నదానం



గంగారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త
గంగారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల మండపం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గ్రామానికి చెందిన ప్రతాపని వెంకన్న, సంపత్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబాల వారు దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత నర్సక్కతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కార్యకర్తల కృషే బిఆర్ఎస్‌ను గెలిపిస్తుంది

**-బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**



గోవిందరావు పేట ప్రభాతవార్త:
కార్యకర్తల కృషే, నన్ను గెలిపిస్తుందని, ములుగు నియోజకవర్గం అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో మండల బూత్ స్థాయి కార్యకర్తల అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ అభ్యర్థి ముఖ్య అతిథిగా బడే నాగజ్యోతి హాజరై మాట్లాడుతూ..ఇంతకు ముందు ములుగులో గెలిచి అసెంబ్లీకి వెళ్లిన ప్రతి ఒక్కరినీ మీ భుజస్కంధాలపై మోసి గెలిపించారని ఆమె అన్నారు. నాకు మీరు తప్ప ఎవ్వరు లేరు, ఎవ్వరు లేరు అనే విషయం మీకు అందరికీ తెలుసునని ఈరోజు వేదిర మీదగా మిమ్మల్ని వేదిక మీదుగా మిమ్మల్ని నేను మీ ఇంటి ఆడపడుచుగా మీ అన్న బడే ప్రభాకర్ అన్న బిడ్డగా వేడుకుంటున్న అని నన్ను కడుపులో పెట్టుకొని మీరు ఓట్లు వేసి గెలిపించాలని, నేను ప్రతి ఒక్కరిని గుర్తింపు వచ్చే మాధ్యత నాది అని, మనం కలిసి అభివృద్ధి చేసుకుందామని ఆమె అన్నారు. మన కుటుంబంలో చిన్న చిన్న సమస్యలు ఉంటే మనకు మనం సర్దుకొని పోదాం అని, నేను మీ అందరికి అండగా ఉంటా అని ఆమె అన్నారు. పార్టీలో ఉంటూ ద్రోహం చేయకండి. కన్న తల్లి లాంటి పార్టీ మన బిఆర్ఎస్ పార్టీ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, విజయం మనదే అని ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి. మన నియోజకవర్గంలో అభివృద్ధి చేసుకుందామని నాగజ్యోతి కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జి పూర్వ జడ్పీ చైర్మన్ సాంబరి సమ్మరావు, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మండల అధ్యక్షుడు సూరపనేని సాయి బాబు, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి కో ఆడినేటర్ పిన్నటి మధు సూధన్ రెడ్డి, బుర్ర సరేందర్, ఎంపీటీసీ ఆలూరి నర్సింహా నాయక్, సురేష్ నాయక్, అక్కినపల్లి రమేష్, బత్తుల రాణి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామ అధ్యక్షులు, సోషల్ మీడియా వారియర్స్, పెద్దలు, మేధావులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు

# వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**-ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం**



గోవిందరావుపేట ప్రభాతవార్త:
పసర రామాలయ ప్రాంగణంలో రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాపించబడిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవంలో భాగంగా శుక్రవారం అమ్మవారి సనిధిలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోవ రోజున శ్రీ మహాలక్ష్మీ దేవిగా అమ్మవారి అవతారం లేత గులాబీ రంగు చీర రూపంలో దర్శనమిచ్చారు. అమ్మవారి సన్నిధిలో, కుంకుమార్చన, అలంకరణ హోమాన్ని, మరియు నిత్యహోమ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలు జరుపుకున్నారు. డింగరి రంగాచార్యులు ఆశీర్వాచనముతో, డింగరి రంగాచార్యులు మాట్లాడుతూ..సకల జీవరాశులకు విశ్వానికి అన్నం ప్రసాదించే అమ్మని అలాంటి ఈరోజు మహాలక్ష్మి దేవి రూపంలో దర్శనమిచ్చారని, శ్రీ మహాలక్ష్మి అవతారం ఈరోజు సుభిక్షంగా బతుకుతున్నారంటే తల్లి దయ అని, సాక్షాత్తు పరమశివుడికి అన్నం పెట్టిందని, ఈ సందర్భంగా భక్తులకు తెలియజేశారు. అనంతరం మహా అన్న ప్రసాద కార్యక్రమం రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి



కేసముద్రం, అక్టోబర్ 10, ప్రభాతవార్త
పాలస్తీనా ప్రజలపై మారణహోమం సృష్టిస్తూ ఇజ్రాయిల్ కిరాతకంగా, అమానుషంగా వ్యవహరిస్తున్నదని, దీన్ని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ నాయకుడు కందాల రంగయ్య అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో పాలస్తీనాపై దాడులను నిరసిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కయ్యానికి కాలు దువ్వుతూ పాలస్తీనాలోని గాజా ప్రాంతంలో ఆసుపత్రులు, విద్యాలయాలపై ఇజ్రాయిల్ అమానుషంగా బాంబు దాడులకు పాల్పడి వేలాది మందిని పొట్టన పెట్టుకుందని అన్నారు. ప్రపంచ దేశాలతో పాటు మన కేంద్ర ప్రభుత్వం కూడా ఇజ్రాయిల్ దాడులు ఆపే విధంగా ఐక్యరాజ్యసమితిపై ఒత్తిడి తేవాలని కోరారు. ప్రపంచ శాంతిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు జానీ, జంపాల రాము, సుధాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మక్కజొన్న క్షేత్ర ప్రదర్శన



గంగారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త
మండలంలోని తిరుమలగండి గ్రామంలో మక్కజొన్న పంటపై శుక్రవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. గంగాకావేరి సీడ్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్షేత్ర ప్రదర్శనలో కంపెనీ ఏరియా మేనేజర్ మధుకృష్ణ మక్క రైతులకు పలు సూచనలు చేసారు. జికె 3122 రకం మక్కజొన్న వర్షాకాలం, యాసంగికి అనుకూలమైనదని తెలిపారు. ఈ రకం సాగు వల్ల పంట పలురకాల తెగుళ్ల బారిన పడకుండా ఉంటుందన్నారు. ఇతర రకాలతో పోలిస్తే ఈ రకం మక్కజొన్న అధిక దిగుబడి వస్తుందన్నారు. తాటి మహేష్ అనే రైతు క్షేత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు రైతులతో పాటు విత్తన డిస్ట్రిబ్యూటర్లు పబ్బ శ్రీనివాస్, రామారావు, డీలర్ ఓం సతీష్, టెరిటరీ మేనేజర్ శంకర్, మహేందర్ పాల్గొన్నారు.

# వాసవికన్యకపరామేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నర్సంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అంగరంగా వైభవంగా వేద మంత్రాలచే ఘనంగా అమ్మవారి దేవిశరన్న వరాత్రులు ఉత్సవాలు నిర్వహించారు. అమ్మ వారు కాత్యాయని అవతారంలో తిది త్రయము ఉండడం వల్ల ఉదయం అమ్మవారు సరస్వతి రూపంలో దర్శనం ఇస్తుంది. వాసవి కళ్యాణ మండపం నందు భక్తుల చేత సరస్వతి పూజ నిర్వహించారు. పుస్తకదాతగా వేమిశెట్టి శ్రీనివాస్, నవరాత్రులు ఉత్సవంలో కుంకుమదాతగా కోటగిరి గిరిధర్‌లు ఉన్నారు. అనంతరం అమ్మ వారికి రెండు లక్షల రూపాయలతో మధ్యా హ్నాంము లక్ష్మీదేవి అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో అంచారి కృష్ణమూర్తి, పిన్న



రామనాథం, నాగమల్ల కృషణమూర్తి, వంగేటి గోవర్ధన్, దొడ్డ రవీందర్, పాలకుర్తి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు. సాయంత్రం మహిళలచే ధనలక్ష్మి పూజ నిర్వహించారు.

**పదో వార్డులో..**

పట్టణంలోని పోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత అమ్మవారి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమం నర్సంపేట పట్టణ, వార్డు ప్రజలు అందరు సుఖ సంతోషాలతో సుభి క్షంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, పదో వార్డు మహిళా బృందం వేధ పండితులు నిశాంత్‌శర్మచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావుల స్వరూప, నాగిశెట్టి ప్రణీత, తాల్లపల్లి కళ్యాణి మామిడాల యాదమ్మ, మామిడాల కవిత, అధర్‌సండే రమాదేవి, బోళ్ల సుమ, దుసరా సంపూర్ణ, వేముల సునిత, వార్డులోని పెద్దలు మహిళలు ప్రజలు అధికంగా పాల్గొని అమ్మవారి ఆశిస్సులు తీసుకున్నారు.

# సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలి

**చెన్నారావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని రైతుబంధు సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయుడు రవీందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య అధ్యక్షతన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ రైతుబందు రైతురుణమాఫీ, రైతుబీమా, మృతి చెందితే ఐదు లక్షల ఇన్స్యూరెన్స్, దళితులకు దళితబంధు, బిర్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిందన్నారు. అలాగే కార్యకర్తలు నాయకులు ఐక్యంగా ఉంటూ ప్రతిపక్షాల ఎత్తులను తిప్పి కొట్టాలన్నారు. కాగా ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని రెండవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తినాయక్, మండల రైతు కోఆర్డినేటర్ బుర్రి తిరుపతి, జిల్లా కోఆప్షన్ సభ్యులు రఫి, జిల్లా రైతు కోర్డినేటర్ తూటి శ్రీనివాస్, సర్పంచ్ అనుముల కుమారస్వామి, మాజీ జడ్పిటిపిసి జన్నుతుల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు, గ్రామ పార్టీ



అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, వార్డు సభ్యులు బండి ఉపేందర్, రాసమల్ల సతీష్, గొడిశాల సురేందర్, గట్ల రాంబాబు, బాలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలల అక్రమ రవాణపై మహిళలకు అవగాహన



**నెక్కొండ, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని అంగన్వాడీ సెంటర్ 3లో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో మానవ(బాలల) అక్రమ రవాణా అనే అంశంపైన మహిళలకు బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ఎంఎం సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ మానవ(బాలల) అక్రమ రవాణాను మానవత్వం ఉన్న ప్రతీ ఒక్కరు వ్యతిరేకించి నిర్మూలన కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. అపరిచిత వ్యక్తుల ప్రతి మహిళ, బాలిక నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవగాహన లేక పోవడం విద్యాలేక పోవడం పేదరికం, చౌక శ్రమను అడగడం, జీవనోపాధి అవకాశాలు లేకపోవడం, సామాజిక పద్దతులు(పరిస్థితులు) యువతుల కోసం అధిక గిరాకీ అక్రమ రవాణాకు కారణాలు అని తెలియజేశారు. ఎవరైనా అక్రమ రవాణాకు గురయ్యే ప్రమాదం ఉందని మీకు తెలిస్తే వెంటనే చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ 100 హెల్ప్ లైన్ నెంబర్‌కి కాల్ చేసి సహాయం అందించాలని కోరారు. అనంతరం అక్రమ రవాణా జాగ్రత్తలకు సంబందించిన కరపత్రాలు మహిళలకు బాలక లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంజుల, మహిళలు, బాలికలు అంగన్వాడీ ఆయా పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

**దుగ్గొండి, అక్టోబర్ 20, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని నర్సంపేట నియోజకవర్గం యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మరోసారి నియోజకవర్గ ప్రజలు పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. గ్రామాలు అన్నిరంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూస సమత రాజు, నాయకులు గొర్రె శ్రీనివాస్, అనుముల రాజేష్, గోనె రాజు, చల్ల గోపాల్‌రెడ్డి, కొనకటి రాజేందర్, యార నర్సిరెడ్డి, యార రాజు, విజేందర్, రాజు, తరుణ్, కిరణ్, రాజేష్, రణదీర్, అరవింద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అలంకరణలో దుర్గామాతకు పూజలు

**దుగ్గొండి, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో దుర్గామాత ప్రతిష్టాపన సందర్భంగా శుక్రవారం నాటికి ఆరవ రోజుకు చేరుకుంది. సరస్వతి అవతారంలో దుర్గామాత దర్శనమిచ్చారు. భక్తులు ఘనంగా పూజలు చేసి దేవున్ని వేడుకున్నారు. చిన్నా పెద్దలు కలిసి సరస్వతి దేవికి హోమంలు మంగళహారతులతో పూజలు చేసి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరెల్లి చందన, డాక్టర్ కిరణ్, అశ్విత్, రేవంత్, విశాల్, అజయ్, విశ్వతేజ, వికాస్, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## నర్సంపేట పోస్టు ఆఫీసులో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**నర్సంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

నర్సంపేట పోస్టు ఆఫీస్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వరంగల్ డివిజన్ సూపరింటెండెంట్ నరసింహస్వామి, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ ఆదేశాల మేరకు నర్సంపేట పోస్టు ఆఫీస్ సిబ్బంది అందరు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పోస్టుమాస్టర్ దార్ల రాజేందర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు వివరిస్తూ ప్రజలందరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని కావున ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ రాజన్, యమ్‌టియస్ సురేష్, పోస్టల్ సిబ్బంది అశోక్, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, రత్నాకర్, రాజశేఖర్, సురేష్, సతీష్, అఫ్రోజ్, యశ్వంత్, పవన్, సంపత్‌కుమార్, కల్పన అనూష, రవళి, క్రిష్ణ, రవి, నాగేందర్, ప్రనీశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షులుగా కంచు రవి

**నర్సంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త**



నర్సంపేట కాంగ్రెస్(ఐ) పార్టీ అనుబంధ సంఘమైన ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియూసీ) పట్టణ అధ్యక్షులుగా కంచు రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఏఐసీసీ సభ్యులు నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేశారు. నర్సంపేట కూరగాయల మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా కొనసాగుతున్న కంచు రవి, తండ్రి రాజయ్య, రెండవ డివిజన్ కమలాపురం వాస్తవ్యులను సంఘటిత అసంఘటిత కార్మికుల ఐకయత, హక్కుల అభివృద్ధి కోసం ఐఎస్‌టియుసి నర్సంపేట పట్టణ అధ్యక్షులుగా నియమించారు. పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్‌రావు, మున్సిపాలిటి ఫ్లోర్‌లీడ్ వేముల సాంబయ్యగౌడ్, మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, కర్నాటి పార్వతమ్మ, చింతల సాంబరెడ్డి, ముత్తినేని వెంకన్న, కంచర్ల వెంకన్న, దండెం రతన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

**నెక్కొండ, అక్టోబర్ 20, ప్రభాతవార్త**



మండలంలోని గొట్లకొండ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదు నాయకులు శుక్రవారం నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి సమంక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో నేతావత్ పాప, నేతావన్ బిచ్చా, నేతానవత్ గణేష్, నేతావత్ రవి, నేతావత్ విజయ్‌లను పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఫ్యాక్ చైర్మన్ జలగం సంపత్‌రావు, బార్ అసోసియేషన్ అద్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు సంగాని సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కేసీఆర్‌ది బంగారు పాలన..!

-భవిష్యత్తులో ఆదుకోవాలనే సీఎం నిశ్చయం

-పాడిపంటలు సస్యశ్యామలంగా ఉన్నాయంటే కేసీఆర్ పుణ్యమా

-రైతులపై భారం వేసేది బీజేపీ కాంగ్రెస్ వాళ్ళే

-బడే ప్రభాకరన్న జ్ఞాపకాలను నెమరవేయండి

-ములుగు ఎన్నికల ఇంచార్జ్ సాంబారి సమ్మారావు వెల్లడి



**మేడారం, ప్రభాతవార్త :**
పేద ప్రజలు బాగుండాలని, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ బంగారు వలెనే పరిపాలిస్తున్నారని ములుగు ఎన్నికల ఇంచార్జ్ సాంబారి సమ్మారావు అన్నారు. తాడ్వాయి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గడిచిన పదేండ్ల కాలంలో పాడిపంటలు పచ్చగా ఉన్నాయని, నిండు కుండ వలెనే చెరువుల్లో నీళ్ళు నిండాయని తెలిపారు. కాంగ్రెస్ పరిపాలనలో కేవలం రూ.200లనే ఫించన్‌లుగా ఇచ్చేదని, ఆ డబ్బులు సరిపడక వృద్ధులు అనేక అవస్థలు పడేదన్నారు. ఆ విషయం తెలుసుకున్న కేసీఆర్ ముసలోళ్ళకు కడుపునిండా తిండి శరీరాన్ని దాచుకునేందుకు బట్టలు, రూ.2000లకు ఫించన్ పెంచాడన్నారు. పేద విద్యార్థులకు 10 నుండి ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు రెసిడెన్షియల్ సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తు బాగుండాలని, ఉన్నత చదవులు చదివి తల్లిదండ్రులపై ఆధారపడకుండా దేశ భవిష్యత్తుకు దోహద పడే విధంగా సౌకర్యాలు కల్పించారని అన్నారు. భవిష్యత్తులు పేదలు మరోకరిపైన ఆధారపడుకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఆదుకోవాలని నిశ్చయించినట్లు తెలిపారు. పాడి పంటలు సస్యశ్యామలంగా ఉన్నాయంటే అది కేసిఆర్ పుణ్యమేనని అన్నారు. రైతులపై భారం వేసేది బీజేపీ, కాంగ్రెస్ వాళ్ళేనని అన్నారు. బడే ప్రభాకరన్న మావోయిస్టు ఉద్యమంలో అడుగుపెట్టి 28 సంవత్సరాల కాలంగా పేదల కోసం పోరాడి భార్య, బిడ్డలను విడిచి పేదల బాటలోనే పేదలకు సేవలందించినట్లు తెలిపారు. ఆయన జ్ఞాపకాలను నెమరవేసుకుని ప్రభాకరన్న బిడ్డ బడే నాగజ్యోతిని ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ దండుగుల మల్లయ్య అధ్యక్షతన జరగగా మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్‌రెడ్డి, బండారు చంద్రయ్య, నూశెట్టి రమేష్, సీనియర్ నాయకులు పిన్నింటి యాదిరెడ్డి, పులసం పురుషోత్తం, కల్లూరి లక్ష్మయ్య, ఆత్మచైర్మన్ దుర్గం రమణయ్య, సామ నాగమ్మ, కాయితి లింగాచారి, యూత్ ప్రెసిడెంట్ కోట సురేష్, కో.ఆప్షన్ మెంబర్ దిలావర్‌ఖాన్, జిల్లా సీనియర్ నాయకుడు సయ్యద్ హుస్సేన్, సీనియర్ నాయకులు రామసాయం శ్రీనివాసరెడ్డి, సలేందర్, ఇంద్రారెడ్డి, మేడారం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొర్నిబెల్లి శివయ్య, తాడ్వాయి గ్రామకమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య, సుభాష్‌రెడ్డి, సీనియర్ నాయకులు వసంతరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు మేడారం, నార్లాపురం, కాల్వపల్లి, కాటాపురం, ఊరట్టం, దామెరవాయి, బీరెల్లి, ఎంపీపీ గొంది వాణిశ్రీ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బైక్ ర్యాలీ

**ములుగు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని రామచంద్రాపురం, పందికుంట, గుర్తూరు తండ తదితర గ్రామాల్లో బడే నాగజ్యోతికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ములుగు మండల ఎన్నికల ఇంచార్జీ, టిఎస్ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జడ్పీ చైర మ్రన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతితో కలిసి ర్యాలీలో పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య దేవ్ సింగ్, రామచంద్రాపురం సర్పంచ్ హట్కర్ కల్పన రూప్ సింగ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేనూ పేదింటి బిడ్డనే.. మీ కష్టమే నా కష్టం : బడే నాగజ్యోతి

మీ భూములకు పట్టాలిచ్చే బాధ్యత నాది

దేవాదుల పైపులైన్ ద్వారా చెరువుల్లోకి నీరు

మీ గుడిసెలు పక్కా ఇళ్లు అయ్యేంత వరకు

ములుగు జడ్పీ చైర్మన్, ఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి



**ములుగు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :**
నేనూ పేదింటి బిడ్డను, మీ కష్టమే నా కష్టం, నా తల్లిదండ్రులు పేదల కోసం ప్రాణాలొదిలారు. నేను నా నానమ్మల వద్ద పెరిగా, చదువుకుంటూనే కూలీ నాలీ పనిచేశా, ములుగు నియోజకవర్గ ప్రజలకు సేవచేసేందుకు సిఎం కేసిఆర్ నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిపారు. ఉన్నత చదువులు చదవినప్పటికీ కష్ట ం విలువ తెలుసు నాకు, నన్ను ఆశీర్వదించి గెలిపించండి, మీ కోసం నా జీవితం ఉన్నంత వరకు సేవ చేస్తా, నా తల్లి దండ్రులను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సంక్షేమానికి పాటుపడతానంటూ బడే నాగజ్యోతి తన ప్రసంగాన్ని కొనసాగించింది. రెండు రోజులుగా ములుగు మండలంలోని మల్లంపల్లి, రామచంద్రాపూర్, గుర్తూరు తండ, జాకారం, శివతండ, మద్దునూరి తండ, కొడిశల కుంట, నిమ్మ నగర్ గ్రామాలలో రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు డప్పు చప్పుళ్లతో, మంగళహారతులు పట్టి నుదుటన తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్నారు. ప్రతి ఒక్కరిని కలునన్నా వారికి కష్టసుఖాలు అడిగి తెలుసుకుంటూ వారికి ఆమె భరోసా ఇస్తున్నారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ నా తల్లిదండ్రులు ప్రజా ఉద్యమంలో పేద ప్రజల కోసం తమ ప్రాణాలు కోల్పోయారని, తాను కూడా పేద ప్రజల అభివృద్ధి కోసం వారిని ఆదర్శంగా తీసుకొని సేవచేస్తానని తెలిపారు. నాది పూరీ గుడిసెని, మీ ఇళ్లు అన్ని పక్కా ఇళ్లు అయ్యేంత వరకు నేను అదే ఇంట్లో ఉండని, తాను గెలిస్తే మీ సమస్యలు పరిష్కరించి మీకు అండగా ఉంటానని అన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంను కేసిఆర్ బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా వివాదస్పదంగా ఉన్న 2 వేల ఎకరాల భుములకు పట్టాలిపి ్పంచే బాధ్యత నాదేనని, దేవాదుల నీటిని కుంటలు, చెరువుల్లో మళ్లింగి భూములకు సాగునీరందిస్తానని నాగజ్యోతి హామీ ఇచ్చారు. కుసుమ జగదీశ్వరన్న ఆశయ సాధనకు మల్లంపల్లిని మండలంగా కేసిఆర్ ప్రకటించారని, దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి రాని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దని ఆమె తెలిపారు. మాజీ సర్పర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సీతక్క ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని, అభివృద్ధి చేస్తున్న కేసిఆర్ కారు గుర్తుకే ఓటు వేసి నాగజ్యోతిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రిటైర్డు మున్సిపల్ కమీషనర్ భూక్య దేవ్ సింగ్, పీఏసీఎస్ డైరెక్టర్, అజ్మీర చందూలాల్ కుమారుడు అజ్మీర ధరంసింగ్, సర్పంచులు కల్పన రూప్ సింగ్, తుమ్మ జయపాల్, ఎంపీటీసీ లాలు, బానుచందర్, తిరుపతి, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

మార్చిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుంది

గిరిజన తండాలలో గిరిజనులదే అధికారం

నాగజ్యోతికి ఓటువేసి కేసిఆర్ రుణం తీర్చుకుందాం

డిసిసిబి డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ మాడ్గుల రమేష్



**వెంకటాపూర్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :**
తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దక్కుతుందని డీసీసీబి డైరెక్టర్, నర్సాపూర్ పీఏసీఎస్ చైర్మన్ మాడ్గుల రమేష్ అన్నారు. మండలంలోని పాపయ్య పల్లె గ్రామంలో లంబాడి తండలో గ్రామ కమిటీ అధ్యక్షులు సూత్రపు కరుణాకర్ ఆధ్వర్యంలో శు క్రవారం ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టోను గ్రామంలోని ప్రజలను కలిసి వివరించారు. 100 ఓట్లు ఇంచార్జీలు, ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ గోపు స్వప్న వాసుదేవ రెడ్డి, వార్డు సభ్యులు గాజుల సాంబయ్య, యూత్ గ్రామ కమిటీ అధ్యక్షులు భూపెల్లి సంపత్, సోషల్ మీడియా గ్రామ ఇంచార్జి గాజుల ప్రశాంత్, సీనియర్ నాయకులు సబ్బాని రామచందర్, గుండారపు శంకరయ్య, అజ్మీర వీరన్న, బోడ సదయ్య, బానోతు వాలు నాయక్, సమ్మలు నాయక్, మాలోతు రమేష్ నాయక్, లావూడియా నరేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జీసీసీలో అధ్వానంగా మారిన జీసీసీ డిపోల నిర్వహణం

-పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్న సేల్స్‌మెన్‌లు

-డిపోల భవనాల చుట్టూ లోపించిన పారిశుద్ధ్య పనులు

-ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకోవాలని గ్రామస్తుల వినతి



**మేడారం, ప్రభాతవార్త ::**
ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాలలో నిర్వహిస్తున్న డీసీసీ డీపోలు అధ్వానంగా మారాయని ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా జీసీసీ డీపోల భవనాల చుట్టూ చెత్తా చెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తుందని అంటున్నారు. గ్రామాల్లోని రోడ్ల వెంట ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ స్వచ్ఛభారత్ పనులను చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చాయి. అంతేకాకుండా జిల్లా కలెక్టర్‌లు కూడా స్వచ్ఛభారత్ పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు కూడా చేశారు. కానీ జీసీసీ డీపోల చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోయి భవనాలు అధ్వానంగా మారాయి. బియ్యం కోసం వచ్చే లబ్ధిదారులు భవనాల వద్ద సేల్స్ మెన్‌లు వచ్చేదాక కూర్చుంటున్నారు. దుర్వాసనతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సేల్స్ మెన్‌ల దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోతే సమస్యను విన్నప్పటికి పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. డిపోలు బాగుపడాలని పై అధికారులు పలు దఫాలుగా సూచనలు ఇచ్చినప్పటికి సేల్స్ మెన్‌లు ఈ విషయాన్ని వినడం లేదని అంటున్నారు. అంతేకాకుండా లబ్ధిదారులకు బియ్యం సరఫరాలో కూడా నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా జీసీసీ భవనాల చుట్టుపక్కల స్వచ్ఛభారత్ పాటించి పారిశుద్ధ్య పనులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పారదర్శకంగా మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**
**-అక్టోబర్ 30వరకు నూతన ఓటరు నమోదు గడువు**
**-ఈవిఎం యంత్రాలపై అనవసరపు అపోహలు, వద్దంతులు ప్రచారం వద్దు**
**-ఆన్‌లైన్ ద్వారా మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన కలెక్టర్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మారగ్దర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. జిల్లాలో ఉన్న భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 317పోలీంగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో 674బ్యాలెట్ యూనిట్లు, 528కంట్రోల్ యూనిట్లు, 516వివిప్యాట్ అందు బాటులో ఉన్నాయని అన్నారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో అవసరం ఉన్న బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లకు 25% వివి ప్యాట్‌లు 40%అదనంగా స్పెయిర్ కేటా యించడం జరుగుతుందని, వీటిని కలిపి ర్యాండ మైజేషన్ చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా పారద ర్శకంగా ర్యాండమైజేషన్ చేశామన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వాటిలో ప్రజల అభీష్టం మేరకు వివిధ పక్షాలకు చెందిన అభ్యర్థులు విజయం సాధించా రని, ఈవిఎం యంత్రాలపై అనవ సరపు వదంతులు, అపోహాలు ప్రచా రం అవుతున్న నేపథ్యంలో మరింత పారదర్శకత తీసుకొని వచ్చేందుకు ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమీషన్ ప్రారంభించిందని, ఈవిఎం యంత్రం ఏపోలీంగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్‌లైన్ ఎన్నికల కమీషన్ రూపొం దించిన సాఫ్ట్‌వేర్ ఆమత్రమే నిర్దేశిస్తుందని అన్నారు. మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హర్ట్, సాఫ్ట్ కాఫీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించామని, నియోజకవర్గ కేంద్రంలో ఉన్న స్ట్రాంగ్ రూం తరలించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమ క్షంలో చేస్తామని అన్నారు. ఎన్నికల కమీషన్ నూతన ఓటరు నమోదు గడువు అక్టోబర్ 30వరకు నిర్దే శించిందని, ఓటరు జాబితాలో పేరు నమోదు కానీ అర్హులు ఉంటే వెంటనే పేరు నమోదు చేసుకో వాలని కలెక్టర్ సూ చించారు. ఈసమా వేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాల పల్లి ఆర్డీఓ రమాదేవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబి జెండా పేద ప్రజల అండ

**ఎమ్మెల్యేబానోత్ హరిప్రియనాయక్**

*బయ్యారం అక్టోబరు 20 ప్రభాతవార్త:*



గులాబి జెండా పేదలకు అండగా ఉంటుందని ఇల్లందు నియోజక వర్గంలో బిఆర్ఎస్‌ను బారి మెజార్టితో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే, అభ్యర్ధి బానోత్ హరిప్రియనాయక్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్య కర్తల సమావేశంలో ఎమ్మెల మాట్లాడుతూ నవంబరు 1వ తేదీన ఇల్లందులో జరిగే ప్రజా అశ్వీరాద సభను విజయ వంతం చెయ్యాలని సియం కెసిఅర్ వచ్చెఈ సభకు వేలాదిగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లాజడ్‌పి చైర్మన్ అంగోత్‌బిందు, బిఅర్ ఎస్ మండల అధ్యక్షుడు వైస్ యంపిపి తాత గణేష్, పిఎ సిఎస్ చైర్మన్ మూల మదూకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బానోత్ మురళీకృష్ణ, రైతుబందు మండల సమన్వయ సమితి అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య, యంపిటిసి కుమారి ,మండల అదికార ప్రతినిది సంకు సత్తిరెడ్డి, అత్మకమిటి జిల్లా సభ్యులు ఎనుగుల ఐలయ్య, బానోత్ శ్రీనునాయక్, మండల కోఅర్డినేటర్ రాయల రాజేష్,, మండల నాయ కులు ఇస్లావతువీరన్న ,బానోత్ లక్ష్మన్ నాయక్, తొట్టిక్రిష్ణ, అనిల్ ,వెంకటపతి,ఇరుప బాబు, చెరుకు పల్లిరవి, రాము, గట్టురమేష్, పిట్టలవీరన్న,గంగావత్ సురేష్, సర్పంచులు యంపిటిసిలు వార్డుసభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఓటరు చైతన్యగీతం విడుదల చేసిన కలెక్టర్

*మహబూబాబాద్, అక్టోబర్20, ప్రభాతవార్త*




పాటల ద్వారా ఓటర్లను చైతన్యపరిచేలా శుక్రవారం జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్ జి పాటిల్‌తో కలసి ఓటరు చైతన్య గీతాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని దానిని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును ఎవరు కూడా నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీరు వేసే ఓటు రేపటి మీ భావితరానికి బాటలు వేస్తుందన్నారు. సాసు పరమేష్ నాయక్ రచించిన పాటకు అయిలేష్‌కుమార్ బాణిలు అందించిన ఓటరు చైతన్య గీతాన్ని బంజరా బాషలో విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**మొదటి పేజీ తరువాయి :**

గౌరవించుకోవాల్సిన బాధ్యత దేశంలోని ప్రతి పౌరునిపై ఉందన్నారు. భారత్-చైనా సరిహద్దుల్లో ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మద్యన ఉన్న వేడి నీటిబుగ్గ అమర జవానుల ప్రతీకగా మన మద్యన నిలిచి ఉందన్నారు. దేశం కోసం రాత్రనక, పగలనక నిరతరం శ్రమిస్తూ దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న వీర జవాన్‌లను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొవాలన్నారు. పోలీసు అమరవీరుల ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత నేడు మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి చెన్నయ్య, డిఎస్పి టి.సత్య నారాయణ, టౌన్ సిఐ సతీష్, రూరల్ సిఐ రమేష్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కవర్ కట్ చేసి, డబ్బులు కొట్టేసి...

**మొదటి పేజీ తరువాయి :**

రూ.30వేల నగదు దొంగిలించిన సంఘటన కొత్తగూడ మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని జంగవానిగూడెం గ్రామానికి చెందిన జాడి కవిత అనే మహిళ శుక్రవారం కొత్తగూడలోని ఇండియన్ బ్యాంక్‌కు వెళ్లి తన ఖాతా నుండి రూ.30 వేలు విడిపించుకొని తన దగ్గర ఉన్న ప్లాస్టిక్ కవర్‌లో వేసుకుంది. తన పని ముగించుకొని వెనుదిరుగుతున్న సమయంలో తెలిసినవారితో కొద్దిసేపు మాట్లాడి బయటకు వచ్చిన కవిత తన చేతిలో ఉన్న కవర్ బరువు తగ్గినట్లు గుర్తించి కవర్‌లోపల చూసింది. అందులో డబ్బులు మాయం కావడంతో లబోదిబోమంటూ బ్యాంకులోకి పరుగెత్తిన కవిత డబ్బుల కోసం వెతికింది. అక్కడ దొరకకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు బ్యాంకుకు చేరుకొని సిసి టివి పుటేజ్‌లు పరిశీలించారు. కాగా ఇద్దరు చిన్న పిల్లలతో ఉన్న ఇద్దరు మహిళలు కవిత చేతిలోని కవర్ అడుగు భాగంలో కట్ చేసి అందులోని నగదు దొంగిలించినట్లు పోలీసులు సిసి పుటేజిల ద్వారా గుర్తించారు. బాధితురాల ఫిర్యాదు మేరకు చోరీ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు.

## సంక్షేమ పథకాల వల్లే బిఆర్ఎస్‌లోకి వలసలు

*మహబూబాబాద్, అక్టోబర్20, ప్రభాతవార్త*



రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లోకి వలసలు వస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని సోమ్లతండా గ్రామపంచాయతీకి చెందిన వార్డుసభ్యుడు బిచ్చ, మరో 20మంది పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో సిఎం కేసిఆర్ ప్రజా ఉపయోగకర పథకాలు ప్రవేశపెట్టాడన్నారు. గత పాలకులు ఎవరు పట్టించుకోలేదని ఈ ప్రాంత వాసులు చాలా వెనుక బడ్డారని సిఎం కేసిఆర్ నాయకత్వంలో ప్రజలు ఆర్థికంగా బలబడి అభివృద్ధిలో దూసుకుపోతున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వెంట నడువాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామాల పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 30నుంచి బీఫార్మసీ, ఫామ్ డీ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 20 ప్రభాతవార్త :*

కేయూ పరిధిలోని బీఫార్మసీ నాల్గవ సెమిస్టర్, ఆరవ సెమిస్టర్, ఫామ్ డి మొదటి సంవత్సరం పరీక్షలు అక్టోబరు 30నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. మిగతా వివరాలు కేయూ వెబ్‌సైట్‌లో ఉన్నాయని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

## కలెక్టరేట్‌లో బతుకమ్మ ఉత్సవాలు

*మహబూబాబాద్, అక్టోబర్20, ప్రభాతవార్త*



బతుకమ్మ నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా 7వ రోజు జిల్లా కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో బతుక మ్మలను పేర్చి ఆట పాటలు ఆడి బతుకమ్మ సంబ రాలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పి సంగ్రామ్‌సింగ్ జి పాటిల్‌లు మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతి సాంప్రదా యాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అన్నారు. కులమతాలకు అతీతంగా, చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా అందరు సంతోషంగా నిర్వహించుకునే పండుగ బతుకమ్మ అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు. అనంతరం తెలంగాణ సాంప్రదాయం ప్రకారం కోలాటం ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, వివిధ శాఖల మహిళ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి

*కురవి, అక్టోబర్20, ప్రభాతవార్త*



డోర్నకల్ నియోజకవర్గంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ కోరారు. శుక్రవారం కురవి మండలకేంద్రానికి చెందిన మాజీ ఆలయ చైర్మన్ మేక దామోదర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నూతక్కి వెంకటేశ్వరరావులను ఎమ్మెల్యే రెడ్యానాయక్ మర్యాదపూర్వకంగా కలిసి రాబోయే ఎన్నికల్లో మీ మద్ధతు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, గుగులోతు రవినాయక్, బాదావత్ రాజునాయక్, నూతక్కి నర్సింహరావు, కొణతం విజయ్, కిన్నెర మల్లయ్య, భద్రయ్య, వెంకన్న, మల్లిఖార్జున్, మల్సూర్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన కేసీఆర్

**-ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ**

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :

సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో విద్యా రంగం నాశనమైందని ఎస్సీ, ఎస్టీ బీసీవర్గాలు విద్యకు దూరమయ్యారని తెలంగాణ ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ఆందోళన వ్యక్తంచేశారు. విద్యారణ్యపురిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ కుమారస్వామి కేయూ జాక్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మంద వీరస్వామి తదితరులతో కలిసి మాట్లాడారు. నిజాం వందేళ్ల పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయం కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిందన్నారు. సంక్షేమం ముసుగులో విద్యారంగాన్ని కేసీఆర్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందన్నారు. తెలంగాణలో ఐదుశాతం గురుకులాలు ఏర్పరిచి 90శాతం మందికి నాణ్యమైన విద్యను దూరం చేస్తున్నా రన్నారు. నిధల కొరత పేరుతో విద్యా రంగానికి కనీస ఖర్చులకు డబ్బులు ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ విద్యావిధానం భ్రష్టు పట్టి పోయింద న్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో విశ్వవిద్యాలయాలలో చదివిన విద్యార్థులకు ఉద్యోగాలు, ఉపాధి దొరకడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు ప్రకటించక తెలంగాణ



యూని వర్శిటీలు ఉద్యోగాలు లేక నిరుద్యో గులకు కేంద్రాలుగా మారాయన్నారు. తెలంగాణలో ఉన్న రెసిడెన్షియల్ హాస్టల్స్‌ను విధ్వంసం చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లు, స్కావెంజర్లు లేరని, అలాగే సాని టేషన్ సౌకర్యాలు లేక మరుగుదొడ్లు లేక అమ్మా యిలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఆర్భాటంగా చెబు తున్న మన ఊరు మనబడికి నిధులు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ యూనివర్శిటీలలో విద్యా ర్థులపై పదిరెట్ల ఫీజుల భారం మోపా రన్నారు. అనర్హులను వీసీలుగా, అసమర్థులను ఉన్నత విద్యామండలి బాధ్యులుగా నియ మించార న్నారు. కార్యక్రమంలో అడ్వొకేట్‌లు ప్రవీణ్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తేనే నిర్మాణాల అనుమతులు

**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**
**అనుమతుల మంజూరు కోసం క్షేత్రస్థాయి పరిశీలనలు**

ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్, (ప్రభాతవార్త)

టీఎస్‌బిపాస్‌లోని నిబంధనలు పాటిస్తేనే నిర్మా ణాలకు అనుమతులు ఇవ్వడం జరుగు తుందని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. అపార్టుమెంట్లు, బహుళ అంతస్తుల నిర్మాణాల అనుమతలు కోసం టిఎస్ బిపాస్ ద్వారా దరఖాస్తులు సమర్పించిన నేపథ్యంలో శుక్రవారం బల్దియా పరిధిలోని కంచర్లకుంట ప్రాంతం, బల సముద్రం, పోచమ్మ మైదాన్, దేశాయిపేట, ఓ సిటి ప్రాంతాల్లో స్వయంగా కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీ లించారు. ఈ సంద ర్భంగా కమి షనర్ మాట్లా డుతూ సమ ర్పించిన దరఖాస్తులో సూచించిన నక్షా (ప్లాన్) ప్రకారమే నిర్మాణాలు జరగాలని, సెట్ బ్యాక్‌లు ఉండేలా చర్యలు చేప ట్టాలని కమిషనర్ సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరూ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని, టిఎస్‌బి పాస్‌లో దరఖాస్తులు చేసుకున్నచో నిర్దేశిత గడువులోగా



మంజూరు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు సుష్మ, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు

**ఎమ్మెల్యే నరేందర్‌కి చిన్నోడి పెద్దసాయం**
**ప్రజల అభివృద్ధే నా మొదటి ఎజెండా**
**ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లకు అండగా ఉంటా**
**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

ప్రభాతవార్త, ప్రతినిధి వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ బిఆర్ఎస్ ఇంఛార్జి మావురపుగీతా విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 30 సంవత్స రాల పాటు కాంగ్రెస్‌లో కొనసాగి నేడు ఎమ్మెల్యే నరేందర్ గెలుపులో భాగస్వామ్యం అవ్వాలనే





సంకల్పంతో డివిజన్‌కు చెందిన మంచు రాజు, మంచు మల్లేశం, చంచు కృష్ణ, చంచు నరేష్, దామెర రవి, సాంబమూర్తి, గోపి, కొత్తపెల్లి అరుణ్, గనిపాక పద్మతో పాటు సుమారు 60 కుటుంబాల నుంచి 240 మంది బిఆర్ఎస్‌లో చేరారు. పోచమ్మ మైదాన్‌లోని కెమిస్ట్ భవన్‌లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో చేరగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధి చేయడమే తన సంకల్పంతో ముందుకు వెళ్లుతున్నామని అన్నారు. తాను ప్రజల అభివృద్ధిలో ముందుకు తీసుకు పోయే క్రమంలో వారంతా తన వెంట నడవా లని ఇపుడు జరిగిన, జరుగుతున్న అభివృద్ధి ముందుకు సాగాలంటే తనను మళ్లీ గెలిపించాలని కోరారు.

**ఎన్నికల ఖర్చుకు చిన్నోడి సాయం**

చిన్న వయస్సులో పెద్ద సాయం అందించి పెద్ద మనస్సును చాటుకున్నాడు. ఎమ్మెల్యే నరేందర్ ఎన్నికల ఖర్చుకు తాను దాచుకున్న రూ.10వేల సాయంను నాలుగు సంవత్సరాల బాలుడు అందించారు. ఈ పెద్ద సాయానికి ఎమ్మెల్యే ఉద్వేగానికి లోనైన అతన్ని ఆలింగనం చేసుకుని కృతజ్ఞత తెలిపారు.

**ఎమ్మెల్యేకు మద్దతుగా ఆర్ఎంపి, పిఎంపిల ఏకగ్రీవ తీర్మానం**

తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపిల వెల్ఫేర్‌అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శివనగర్ స్టేషన్ రోడ్డులోని సాయి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వరంగల్ తూర్పు నియోజకవర్గ సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లకు 300 గజాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. 5ఏండ్లకు ఒకసారి వచ్చేఓటు మాత్రమే అభ్యర్థి ఐదేండ్ల పాటు మీకు సేవ చేస్తూనే ఉంటానని, తన గెలుపు కోసం, తన గెలుపు కోసం వరంగల్ తూర్పు నియోజకవర్గ ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు ఏకగ్రీవ తీర్మానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వరంగల్ ఎమ్మెల్యే మాట ఇస్తే తప్పడని, ఇది అందిరికీ తెలుసునని మాట ఇచ్చిన అన్ని పనులు సాధ్యం చేసి చూపిస్తానన్నారు. తన మద్దతుగా ఆర్ఎంపిలు, పిఎంపి డాక్టర్లు ఏకగ్రీవ తీర్మానం చేయడం అదృష్టంగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో 22వ డివిజన్ ఇంఛార్జి విజయభాస్కర్ రెడ్డితో పాటు కార్పొరేటర్ అనిల్, మాజీ కార్పొరేటర్ భిక్షపతి, డివిజన్ అధ్యక్షులు కంచర్ల శివ, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు, మహిళలు, తూర్పు నియోజకవర్గ ఆర్ఎంపిలు, పిఎంపి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గం డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




## బతుకమ్మ వేడుకలో పాల్గొన్న చల్లా జ్యోతి

నడికూడ,(ప్రభాతవార్త):



నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ పండుగ వేడుకలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి పాల్గొని తెలంగాణ రాష్ట్ర మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పువ్వులను పూజించే సంస్కృతి గల పండుగ బతుకమ్మ పండుగని అలాంటి గొప్ప సంస్కృతి గల రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఈ వేడుకలో ఎంపిపి మచ్చ అనసూర్య, జెడ్పిటిసీ కొడెపాక సుమలత, గ్రామ సర్పంచ్ శనిగరపు నీలా వీరితో పాటు గ్రామంలోని మహిళలు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడి గీతా కార్మికునికి తీవ్ర గాయాలు

హన్మకొండ ప్రతినిధి, (ప్రభాతవార్త)



మండలం లోని దామెర గ్రామానికి చెందిన పంచిమట్ల రమేష్ 52 చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాల య్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకా రం రోజువారి మాదిరిగానే తాటి చెట్టు ఎక్కిన అనంతరం దిగుచున్న క్రమం లో మోకు జారీ కింద పడగా కాలు చెయ్యి విరిగినట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించినట్లు వారు తెలిపారు. రమేష్‌కు భార్య కూతురు కుమారుడు ఉన్నారు.

## దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా ఘనంగా సువాసిని పూజ

ప్రభాతవార్త, ప్రతినిధి వరంగల్

దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం 28వ డివిజన్ కార్పొరేటర్ గంద కల్పన నవీన్ దంపతులు పిన్నవారి వీధిలోని తమ నివాసంలో సువాసిని పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సతీమణి వాణి, ప్రముఖ జ్యోతిష్యులు కాళేశ్వరం సుమన్ శర్మ సతీమణి, చరితతో పాటు ప్రముఖ లీగల్ అడ్వైజర్ అయిత ప్రసాద్ సతీమణి రూప్సీ, మెడికల్ వర్తక సంఘం సభ్యులు కల్వ శివప్రసాద్ భాగ్యలక్ష్మి, కిరాణం అసోసియేషన్ మెంబర్ శివ సతీమణి స్వప్నలకు పట్టువస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా నన్నపునేని వాణి మాట్లాడుతూ సువాసిని పూజ నిర్వహించిన కల్పన దంపతులను అభి నందించారు. ఎల్లపుడూ సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు.



జనగామ వార్త

# ప్రతీ ఇంటికష్టం నేను తీరుస్తా..!

- జనగామ అభివృద్ధికోసం నేను ఉన్నా
- నన్ను అధిక మెజార్టీతో గెలిపించండి
-బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి



*జనగామ, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :*

ప్రతీ ఇంటి కష్టం నేను తీరుస్తానని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ మండలం చీటకోడూరు, మరిగడి, చౌడారం, పెద్దతండాలలోజరిగిన ప్రచారంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఇంటికష్టానిని తీరుస్తూ అందరికి పాలేరుగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. చిటకోడూరు, మరిగడి, చౌడారం గ్రామాల అభివృద్ధి చేయడం తనకు పెద్దసమస్య కాదని, గెలుపొందిన తరువాత మొట్టమొదటిగా జనగామ మండలంలో అభివృద్ధి చేసి ఇవ్వబడునని తెలిపారు. అలాగే జనగామ, చిటకోడూరు చెరువు కల్వర్టు బ్రిడ్జి నిర్మాణ పనులు సైతం తప్పకుండా చేసి ప్రజలకు మెరుగైనసౌకర్యాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పలువురు మహిళలు యువకులు తమకు ప్రభుత్వ సంక్షేమాలు ఏమీ వారికి అందడం లేదని అడగగా వాటిపై స్పందిస్తూ ఇకనుంచి సమస్యలు లేకుండా తానే దగ్గరుండి అందరికి సంక్షేమ ఫలాలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. తనను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా అందించాలని కోరారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మాట్లాడుతూ కేసీఆర్ ఇంటి మనిషి మన మనిషయ్యారని, ఇక మనం గెలిపించుకుని జనగామ అభివృద్ధి చేసుకోవడమే తర్వాయి భాగం అంటూ భారీ మెజార్టీతో పల్లాను గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈమేరకు నిర్వహించిన ప్రచారంలో ఆయా గ్రామాల పెద్దలు, మహిళలు, వివిధ సంఘాల నాయకులు పల్లారాజేశ్వర్‌రెడ్డికి భారీ ఎత్తున స్వాగతం పలుకుతూ కోలాటాల నడుమ ప్రచారాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

*బచ్చన్నపేట, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :*

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్ద పీట వేస్తుందని కాంగ్రెస్‌పార్టీ జిల్లానాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్న ఆరు గ్యారంటీ స్కీంలపై ప్రచారం నిర్వహించారు. అనంతరం శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నియంత కొనసాగిస్తున్నాడని,రాక్షస పాలనకు స్వస్తిపలికి అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలి

*బచ్చన్నపేట, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :*



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీని గెలిపించాలని అందుకోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, మండలపార్టీ అధ్యక్షులు సద్ది సోమిరెడ్డితో కలిసి మండల బీజేపీ పాతఊర్ల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త సైనికుడి వలె పనిచేయాలని, పార్టీని బలోపేతం చేయాలని మండల వాసులకు అందుబాటులో ఉంటుందని, మండలంలోని అన్ని గ్రామపంచాయతీ ప్రజలకు ఏ సమస్య వచ్చినా కార్యాలయానికి వచ్చి చెప్పుకోవచ్చునని తద్వారా వారి సమస్యలపై పోరాటం బీజేపీ చేస్తుందని సమస్యల పరిష్కారమే కాకుండా మండల ప్రజలకు అండదండగా ఉంటుందని వారన్నారు. కార్యక్రమంలో కేవీఎల్ఎన్.రెడ్డి, బేజాడి సిద్దులు, దొంతుల చంద్రమౌళి, జూకంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో భారీగా చేరిన రజకులు

*దేవరుప్పుల, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :*

మండలకేంద్రం తిరుమల గార్డెన్‌లో నిర్వహించిన గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా కామారెడ్డిగూడెం గ్రామానికిచెందిన రజక సంఘం పెద్దలు, రజకులు అధికసంఖ్యలో మంత్రి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మ్లాడుతూ మంత్రి చేసిన అభివృద్ధి పనులు, బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల వారికి లబ్ధికోసం చేస్తున్న కార్యక్రమాల దృష్ట్యా పార్టీలో చేరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బిళ్ల అంజమ్మ, యాదవరెడ్డి, ఎంపీటీసీ మహ్మద్ జాకీర్ హుస్సేన్, చింతరవి, మహేష్, గిరియాదవ్, రమేష్, కృష్ణ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనగామకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తా

### - జిల్లాకేంద్రం ఎన్నికల ప్రచారంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*జనగామ టౌన్, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :*



జనగామ జిల్లాకేంద్రంలో స్వచ్ఛమైన తాగునీటిని అందించి ప్రతీ వార్డును సర్వాంగ సుందరంగా తయారు చేస్తానని ఎమ్మెల్సీ, జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ రైల్వేస్టేషన్ నుంచి ప్రధాన కూడలి వరకు నిర్వహించిన ప్రచార ర్యాలీలో పల్లారాజేశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. గతంలో కంటే మెరుగైన అభివృద్ధిని చేయించి తానేంటో జనగామకు ప్రజలకు చూపిస్తానని, ప్రజలందరు తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు లేకుండా ప్రతీ ఒక్కరికి తాను అండగా నిలుస్తూ ప్రజాసమస్య పరిష్కారం కోసమే తాను జనగామ ప్రజల పాలేరుగా పనిచేస్తానని ప్రజలకు తెలియచేస్తూ కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. ఈమేరకు టీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి జనగామ వ్యాపారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, పార్టీ మీడియా ఇన్‌చార్జి బండ యాదగిరిరెడ్డి, కౌన్సిలర్లు బండపద్మ, పాక రమ, అరవింద్, దయాకర్, భూలక్ష్మీ, అనిత, పాండు, ధర్మపురి శ్రీనివాస్‌తోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

## చిన్నపెండ్యాలలో రూ.1.75లక్షలు సీజ్

*చిల్పూర్, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :*



చిల్పూర్ మండలం ఎస్ఐ వినయ్‌కుమార్ శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా చిన్నపెండ్యాల నుంచి తరిగొప్పుల వైపు బైక్‌పై వెళ్లుతున్న ఇట్టబోయిన రవికుమార్ ను ఎస్ఐ అనుమానంతో తనిఖీ చేయగా రూ.1.75లక్షలు లభించాయని తెలిపారు. డబ్బులకు ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో వాటిని సీజ్‌చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

*దేవరుప్పుల, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :*



దేవరుప్పుల మండలం ధరావత్ తండా, పెద్దమడూరు గ్రామాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. పెద్దమడూరు గ్రామంలో బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో గౌరమ్మను పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ అని, మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి ఎంతో భక్తిశ్రద్ధలతో కొనియాడే పండుగ బతుకమ్మపండుగ అన్నారు. వేడుకల్లో గ్రామంలోని ఆడపడుచులు, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ యువసేన సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**- సందడిగా బతుకమ్మ వేడుకలు..:**

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఆటపాటలతో పాలకుర్తి మండలకేంద్రంలో బతుకమ్మ పండుగను శుక్రవారం రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సాంప్రదాయ దుస్తులు ధరించి కోలాటాలతో పాలకుర్తి ఊర చెరువుపై బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. తెలంగాణలో బతుకమ్మపండుగ ఎంతో విశిష్టత ఉందని, మహిళలు పదిరోజుల పాటు ఆడుకునే బతుకమ్మ పండుగ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తునిదర్శనం బతుకమ్మ పండుగ అని భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పండుగను జరుపుకున్నారు.

## దుర్గాదేవికి సామూహిక కుంకుమ పూజలు

*తరిగొప్పుల, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :*



మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకుడు సతీష్ శర్మ మాట్లాడుతూ అమ్మవారు జన్మించిన మూలా నక్షత్రపర్వదినాన్ని పురస్కరించుకుని కాత్యాయని క్రమార్చన శ్రీ భవాని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కొండం మహేందర్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, వినీష్, రాకేష్‌రెడ్డి, నరేష్, అరుణ్‌రెడ్డి, ఉషాకిరణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసిని పాల్గొన్నారు. ఈసందర్భంగా ఐడీఓసీలోని మహిళా ఉద్యోగులు బతుకమ్మ ప్రతిమలతో హాజరై బతుకమ్మ ఆడారు. ఓటు హక్కు వినియోగంపై బతుకమ్మలు ఆకర్షణగా నిలిచాయి. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకుని ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీడబ్ల్యుఓ జయంతి, డీఎస్‌వో రోజారాణి, ఎక్సైజ్ ఆఫీసర్ కృష్ణప్రియ, హ్యాండ్లూమ్స్ చౌడేశ్వరి, అగ్రికల్చర్ ఆఫీసర్ వినోద్‌కుమార్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్, డీఈవోరాము, ఇతర జిల్లా అధికారులు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పీఏసీఎస్ సీఈవో శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలి

*రఘునాథపల్లి, అక్టోబరు 20 ప్రభాతవార్త :*



మండలంలోని కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యనిర్వహణ అధికారి( సీఈవో) వంగ ఎనివాస్‌పై చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సొసైటీ చైర్మన్ చీమలపాటి రవీందర్ ఆవేదన వ్యక్తంచేశారు. మండలకేంద్రంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మూడు ధర్మతో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ పీఏసీఎస్ సీఈవో వంగ శ్రీనివాస్ అవకతకవలకు పాల్పడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తుండడంతో పీఏసీఎస్ పాలకవర్గం సీఈవోను విధులనుంచి తప్పించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి విధులనుంచి తప్పించి తాత్కాలిక సీఈవోను ఏర్పాటు చేశామని తెలిపారు. సీఎస్‌కు సంబంధించిన రూ.40లక్షలను తన సొంత ఖర్చులకు వినియోగించుకోని ఇప్పటివరకు సొసైటీ ఖాతాలో జమ చేయలేదని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చనిపోయిన రైతుల పేరు మీద పంట రుణాలు తీసుకుంటూ పలు అక్రమాలకు పాల్పడుతున్నప్పటికి డీసీసీబీ మేనేజర్‌తోపాటు సంబంధిత అధికారులు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సీఈవో అక్రమాలలో అధికారులకు సైతం వాటా ఉండి ఉంటుందన్న అనుమానాలను రైతు వ్యక్తంచేస్తున్నారన్నారు.సంబంధిత అధికారులు అక్రమాలకు పాల్పడిన సీఈవో శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోకుంటే ప్రజలను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందన్నారు.

## పల్లాను అధిక మెజార్టీతో గెలిపిస్తాం

*బచ్చన్నపేట, అక్టోబరు 20 ప్రభాతవార్త :*

జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తామని మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గొల్లపల్లి ఆంజనేయులు గౌడ్, కంసాని మహేందర్‌రెడ్డి, కొప్పురపు శ్రీనివాస్‌రెడ్డి, బైరి బాలమల్లు, బొడ్డు కిష్టయ్య, పిన్నింటి బాపురెడ్డిలు అన్నారు. శుక్రవారం ఆన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు.



## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలోఅన్నదానం

*జనగామ టౌన్, అక్టోబరు 20 ప్రభాతవార్త :*



జనగామ బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆరుట్ల లోకమంత్‌రెడ్డి, జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం జనగామ రైల్వేస్టేషన్ ప్రాంతంలో నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా కార్యక్రమానికి హాజరైన జనగామ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి నిరాశ్రయులకు, అనాథలకు, అభాగ్యులకు ఆహారాన్ని వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ప్రజలు యువత వారి జన్మదినం సందర్భంగా నిరాశ్రయులకు ఒక పూట ఆకలిని తీర్చి జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని, సమాజంలో జీవిస్తున్న నిరాశ్రయులను, అనాథలకు తోచినంత సహకారం అందించి చదువుకోవాలని కోరారు. ఈసందర్భంగా అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించారు. అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు భీమ్‌రాజ్, బీజేపీ పార్టీ నాయకులు శానబోయిన సంపత్, తోకల హరీష్, శంకర్ సింగ్, ప్రజ్ఞాపురం ఆంజనేయులు, ఘనపురం కార్తిక్, చందు, కొత్తపల్లి సుధాకర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం పథకాలపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్న బీఆర్ఎస్‌కు బుద్ధిచెప్తాం

*పాల్వంచ, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వ పథకాలపై అబద్ధపు ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్తామని, బీజేపీ సత్తా ఏంటో చూపిస్తామని జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మరోమారు మోసపోవడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా లేరని, ఈ సారి కేసీఆర్ ప్రభుత్వం మాటలే తప్ప వాస్తవ రూపంలో అభివృదినద చేయలేదని ప్రజలు తెలుసుకొని ఓట్లు వేసేందుకు కూడా ముందుకు రారని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించలేక కేంద్రంపై పడి ఏడవటం సరికాదని అన్నారు. ఈ సమావేశంలో మానుపురి ప్రభాకర్, గంధం ప్రసాద్‌గౌడ్, మాలోత్ ప్రశాంత్ నాయక్, మాదారపు లక్ష్మణ్, బత్తుల వెంకటేశ్వర్లు, జట్టి అజయ్, నవీన్, వినోద్‌లు పాల్గొన్నారు.




## అమ్మవారి సేవలో కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి

*తరిగొప్పుల, అక్టోబరు 20 ప్రభాతవార్త :*



అమ్మవారి ఆశీస్సులతో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తనయుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో శరన్నవరాత్రోత్సవాలలో ఏర్పాటు చేసిన దుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన సేవలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు చిలువేరు సంపత్ మండల కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి, యూత్ అధ్యక్షుడు ఎడెల్లి శ్రావణ్‌రెడ్డి, గంగం నరసింహారెడ్డి, గోరంతల వీరన్న, పలుచని రమేష్, బృంగి శివకుమార్, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, ముడికెకుమార్, అర్జుల అరుణ్‌రెడ్డి, ఉషా కిరణ్, మంద చంద్రయ్య, అర్జుల పోశిరెడ్డి, పింగిలి ఇంద్రారెడ్డి తదితులు పాల్గొన్నారు.

## ఏల సుందర్‌కు అభినందనలు తెలిపిన మంత్రి

*దేవరుప్పుల, అక్టోబరు 20 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రం స్థానిక బాలయేసు ఇంగ్లీషు మీడియం స్కూల్ వద్ద ఏల సుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోతులు పట్టే బోనును మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించారు. మండలంలోనిఅన్ని గ్రామాలలో ప్రజలకు, రైతులకు ఇబ్బందులకు గురిచేస్తున్న కోతులను మండలంలోని రైతులు, నాయకులు సుందర్ దృష్టికి తీసుకరాగా మంత్రి ఎర్రబెల్లి ఆదేశానుసారం సుందర్ తిరుపతి నుంచి కోతులను పట్టే టీమ్‌ను రప్పించి మండలంలోని దేవరుప్పుల, మన్‌పహాడ్, గొల్లపల్లి, కామారెడ్డిగూడెం గ్రామాలలో పట్టే విధంగా, అనంతరం వేరే గ్రామాలలో కూడా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మంత్రి దయాకర్‌రావుకు ఏల సుందర్ వివరించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు ఏల సుందర్ చేస్తున్న సామాజిక కార్యక్రమానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు చింత రవి, కిష్టయ్య, కత్తుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## లాభాల వాటా బోనస్ చెల్లింపుపై హర్షం : మాధవ్‌నాయక్

*కొత్తగూడెం, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

సింగరేణి కార్మికుల ఐక్య పోరాటం ముందు కేసీఆర్ సర్కార్ కుట్రలు ఫలించలేదని, లాభాల వాటా బోనస్ చెల్లింపుపై బీఎంఎస్ నేత మాధవ్‌నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 16న చెల్లించాల్సిన లాభాల వాటా, బోనస్ ఎన్నికల కోడ్ కారణంగా నిలిపివేయడం సరికాదని, ఎన్నికల కోడ్ నెపంతో నిలిపివేసే ప్రయత్నం చేశారని, కానీ బీఎంఎస్, ఇతర కార్మిక సంఘాలు యాజమాన్యంపై తీవ్రమైన వ్యతిరేకతతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, చివరకు యాజమాన్యం అంగీకరించిందని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

## అటవీ గ్రామాల్లో ప్రజాదీవెన యాత్రలో గండ్ర

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్20,

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను తప్పక అమలు చేస్తామని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గ ప్రజల ఆశీర్వాదం కోసం శుక్రవారం 2వ రోజు ప్రజాదీవెన యాత్రలో భాగంగా భూపాలపల్లి రూరల్ మండలంలోని రాంపూర్, నందిగామ, దీక్షకుంట, దూదేకులపల్లి, గొల్లబుద్దారం, న్యూలంబాడి తండా గ్రామాల్లో యాత్ర చేపట్టారు. భూపాలపల్లి రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడు సుంకరి రాంచంద్రయ్య, టీపీసీసీ మెంబర్ చల్లూరి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొంరయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, మండల నాయకులు పిప్పాల



రాజేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ పార్టీ శ్రేణులతో కలిసి చేరుకోగా మహిళలు మంగళహారతులతో పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీఎస్సార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ప్రకటించారు. టిఆర్ఎస్ పార్టీకి ఆరు గ్యారంటీల భయం పట్టుకుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తొమ్మిదన్నర ఏళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పోడు భూముల రైతులకు ఒరిగిందేమి లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. భూపాలపల్లిలో బిఆర్ఎస్ పార్టీ గెలిపిస్తే డబ్బులు గెలిచినట్లు, నేను గెలిస్తే భూపాలపల్లి నియోజక వర్గ ప్రజలు గెలిచినట్లు అని జీఎస్సార్ అన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుందని గృహలక్ష్మి, దళితబంధు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రజలను మరోమారు మోసం చేసేందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్సార్ వెంట పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## అమ్మవారికి పూజలు చేసిన జీఎస్సార్

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్20,



భూపాలపల్లి పట్టణంలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్స వాలను పురస్కరించుకొని శుక్రవారం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు, పద్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని 1000 క్వార్టర్స్, కేటికే 8 ఇంక్లయిన్, సుభాస్‌కాలనీ, కేటికే 1 ఇంక్లయిన్ వద్ద గల ఆలయం, మండపాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గండ్ర దంపతులను శాలువా కప్పి సన్మానం చేశారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రమణన్న గెలుపు కోసం మహా అన్నదానం

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్20,

భూపాలపల్లి పట్టణ వాసులు సుఖ సంతోషాలతో ఉండాలని, భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి తిరిగి అత్యధిక మెజార్టీతో గెలవాలని కోరుతూ పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీలోని ఆలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులతో జిల్లా వాసులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని, గండ్ర వెంకటరమణారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని దుర్గాదేవిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మడికొండ రాకేష్, అజ్మీర అనిల్, అజ్మీర అరుణ్, పట్టణ యూత్ అధ్యక్షులు బుర్ర రాజుగౌడ్, జిల్లా నాయకులు దేవరముత్తు, శ్రీకాంత్ పటేల్, రాకేష్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు దిగి వచ్చిన యాజమాన్యం

### కార్మికులకు లాభాల వాటా చెల్లింపు

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్20,

ఎన్నికల కోడ్ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెల్లింపు విషయంలో నిలుపుదల చేసిన యాజమాన్యం కార్మిక సంఘాల ఆందోళనలకు దిగి వచ్చి శుక్రవారం సాయంత్రం వారి ఖాతాల్లో డబ్బులను జమచేసింది. అంతేకాకుండా దసరా అడ్వాన్స్ ను సైతం శనివారం కార్మికుల ఖాతాల్లో జమచేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈ మేరకు యాజమాన్యం ఉత్తర్వులు జారీచేసింది. సింగరేణి కార్మికులకు లాభాల వాటా 32 శాతం రూ. 711 కోట్లు జమ చేస్తామని సంస్థ గతంలో సర్క్యూలర్ జారీ చేసింది. ఈ క్రమంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల కావటంతో ఎన్నికల కోడ్ అమలు చేశారు. దీంతో లాభాల వాటా చెల్లింపును నిలిపి వేయగా సింగరేణిలోని పలు కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమాలను చేపట్టాయి. సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెల్లింపు విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విముఖత చూపటంతో పాటు ఎన్నికల కోడ్‌ను అడ్డంపెట్టుకొని జాప్యం చేసిందని, ఇందుకు బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం వత్తాసు పలికిందని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఆరోపించారు. కార్మిక పక్షాన పోరాటం చేసినందున దిగి వచ్చిన యాజమాన్యం ఎట్టకేలకు లాభాల వాటాను కార్మికుల ఖాతాల్లో జమచేసిందని వెల్లడించారు.

## సింగరేణి ప్రాంతంలో ప్రచారం నిషేదం

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్20,

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపద్యంలో సింగరేణి గనులు, డిపార్ట్‌మెంట్‌లలో ప్రచారంను నిషేధించం జరిగిందని భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగులు రాజకీయ పార్టీలకు చెందిన వారు ద్వారా సమావేశం నిర్వహించటం, పాల్గొనటం వంటి పనిచేయరాదని సింగరేణి సంస్థ సంచాలకుల ఆదేశాల మేరకు నిషేదం విధించటం జరిగిందని వెల్లడించారు. ఒకవేళ యూనియన్ నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగులు పై ఆదేశాలను దిక్కరించి ద్వారా సమావేశాల్లో, పార్టీ సమావేశాల్లో పాల్గొంటే దమాషా పద్దతిన వేతనాలను చెల్లించడమో కాకుండా సంస్థ స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ముందస్తు అనుమతులు లేకుండా ద్వారా సమావేశాలు, పార్టీ ప్రచారాలు నిర్వహించినట్లయితే ఇట్టి విషయంను ఎన్నికల కమీషన్ దృష్టికి తెలియపరచటం జరుగుతుందని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు గని పరిసరాల్లో, కార్యాలయాల్లో సమావేశంలో పాల్గొనకుండా సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించటంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ ప్రకటనలో కోరటం జరిగింది.

## స్వంత ఊర్లకు వేళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్20,



దసరా పండుగ సందర్భంగా స్వంత ఊర్లకు వేళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని భూపాలపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఏ రాంనర్సింహారెడ్డి సూచించారు. దసరా పండుగ సందర్భంగా స్కూళ్లకు సెలవులు ఉన్నందువలన తల్లిదండ్రులు పిల్లలు, కుటుంబ సభ్యులతో కలసి విహారయాత్రలు, స్వంత ఇండ్లకు వెళ్లే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో తాము నివసించే ఇంటికి తాళం సక్రమంగా వేయటంతో పాటు విలువైన వస్తువులు, బంగారం, డబ్బులను తమ వెంట తీసుకుపోవాలని లేదా బ్యాంకు లాకర్‌లలో దాచాలని సూచించారు. లేదా ఇంట్లో ఎవరినైనా ఉంచి వెళ్లాలని, మీ ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని మీ ఫోన్లో మీ ఇంటిని ఒక కంట కనిపెట్టాలని కోరారు.

## వాటాను ఇప్పించిన నేతలకు కృతజ్ఞతలు

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్20,

సింగరేణి కార్మికులకు లాభాల వాటాను ఇప్పించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ నాయకులు బి వెంకట్రావు, మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్యలకు కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆ సంఘం నాయకులు గడిపె చక్రపాణి, బత్తుల వెంకటేశ్వర్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు శుక్రవారం సాయంత్రం లాభాల వాటాను వారి ఖాతాలో పడేందుకు టీబీజీకేఎస్ కృషిచేసిందని అన్నారు. ఈనెల 21న దసరా అడ్వాన్స్ సైతం చెల్లించటం జరుగుతుందని వివరించారు.

## ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి: ఎమ్మెల్యే వనమా

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:

ప్రతీ కార్యకర్త ఎన్నికల ప్రచారంలో సైనికుడిలా పనిచేయాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించి చర్చించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, ఎంపీటీసీ కొల్లు పద్మ, నాయకులు కొట్టి వెంకటేశ్వర్లు, వట్టికొండ సాంబ శివరావు, లగడపాటి రమేష్, కాసుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కొల్లు పద్మ

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలువైన అమ్మవారిని శుక్రవారం ఎంపీటీసీ కొల్లు పద్మ దర్శించుకున్నారు. స్థానిక మహిళలతో కలిసి కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు. మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నిండునూరేళ్లు పసుపు కుంకుమలతో, పిల్లాపాపలు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు.

## కేసీఆర్ పథకాలు రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష

పాల్వంచ, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న పథకాలు శ్రీరామరక్షగా నిలుస్తాయని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పాత పాల్వంచలోని తన నివాసంలో శుక్రవారం పాల్వంచ పట్టణ, మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పేదల పాలిట దేవుడు సీఎం కేసీఆర్ అని, వారి సంక్షేమానికి అనేక పథకాలు చేపడుతున్నారని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసునతన్న తనను ప్రజలు మరోసారి ఎన్నుకునేలా కార్యకర్తలు ప్రచారం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ 5వ తేదీన కొత్తగూడెం రానున్నాయని, ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, కొత్వాల శ్రీనివాసరావు, బరపటి వాసుదేవరావు, ఎంపీపీ సరస్వతి, వైస్ ఎంపీపీ గురవయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# మానుకోట సీటు మురళీనాయక్‌కే?

## సీటు కోసం పోరాడుతున్న బలరాంనాయక్

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

నిన్నటిదాక మానుకోట సీటు బలరాంనాయక్‌కే అనుకున్నప్పటికి పరిస్థితి తారుమారుయై డాక్టర్ మురళీనాయక్ పేరుతెరపైకి వచ్చింది. డాక్టర్ మురళీనాయక్‌కుకాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం మాత్రమే ఉంది తప్ప ఏ పదవులు లేవు కాని సీటును సాదించడంలో వ్యూహత్మకంగా పావులు కదపడం వల్లనే సాధ్యమయ్యిందనే అబిప్రాయం వ్యక్తమవుతుంది. మురళీనాయక్ వెనకబలమైన రెడ్డిసామాజిక వర్గం ఉంది. మానుకోట జిల్లా పార్టీఅధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి మురళీనాయక్ సీటుకోసం తీవ్రంగాప్రయత్నం చెయ్యడమేగాక తన భుజస్కందాలపై వేసుకొని కీలక నేతలను కలిసి మురళీనాయక్‌వైపు మొగ్గుచూపేవిదంగా తానుచేసిన ప్రయత్నం విజయవంతం అయ్యిందనే చెప్పు కోవచ్చు. కాంగ్రెస్‌లో ఏద్దైన సాధ్యమే ఎందుకంటే బలరాం నాయక్ మాజీ కేంద్రమంత్రి సోనియా కుటుంబానికి దగ్గరగా ఉండమేగాక స్టీరింగ్ కమిటి సభ్యుడు అయినా తాను పోటి చేసే సీటును కూడా సాదించలేకపోతున్నాడు అనే చర్చకూడా సాగుతుంది. మానుకోట కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంగు ఉన్న నియోజకవర్గం ప్రతి సారి కాంగ్రెస్‌లోనే సీట్ల గొడవతో పార్టీలోనే ఉంటూ సహకరించకుండా ఉండటంతో ప్రత్యర్ధి విజయం సాదించుతున్నాడు. మానుకోట జనరల్‌సీటుగా ఉన్న సమయంలో కాంగ్రెస్‌పార్టీ రాజవర్దన్‌కు టికెట్ ఇస్తే పార్టీ కోసం పనిచెయ్యకుండా తనకు సీటు దక్కలేదనే కోపంతో జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్ధిగా రెండు సార్లు పోటి చెయ్యడం వల్ల ఓట్లుచీలి ప్రత్యర్ధులు గెలిచిన విషయం విదితమే. పార్టీనుండి నాడు భరత్‌చందర్‌రెడ్డి బహిష్కరించాడు అటుతర్వా కొద్దిరోజులకు మరల పార్టీలోకి తీసుకున్నారు. మానుకోట లో మాత్రం భరత్‌చందర్‌రెడ్డి తనపట్టును పదిలంగానే ఉంచుకోవడమేగాక పార్టీ పగ్గాలను సైతం తనఅదీనంలో ఉంచుకోవడం, పార్టీకార్యాలయంను కూడా తన గడీలోనే ఉంచుకొని ఎవరైనా రావాలి అంటే తన గడీలోకి రావాల్సిందే. అంత పట్టుఉన్న నేత. డాక్టర్ మురళీనాయక్‌కే సీటు ఇవ్వాలని అదిష్టానంపై వత్తిడి తెచ్చితన పట్టును నిలబెట్టుకున్నాడనే చర్చసాగుతున్న ఈతరుణంలో బలరాం నాయక్ మాత్రం తాడో పేడో అనేరీతితోఅదిష్టానంతో సీటుకోసం పోరాడుతున్నాడు. బలమైన నాయకుడైనబలరాం తనసీటుకోసమే పడరాని పాట్లుపడుతున్నాడు. చివరి క్షణంలో ఏమైన మార్పులు వస్తేతప్ప దాదాపు మరళీనాయక్‌కే ఈ సీటు దక్కెఅవకాశం ఉందనేది కాంగ్రెస్ నేతల అబిప్రాయం. అయితే పార్టీలో ఇద్దరు కీలక నేతలు బలరాంనాయక్ కేంద్రమాజీమంత్రి, బెల్లయ్యనాయక్ అదివాసీ జాతీయ ఉపాధ్యక్షులు ఈఇద్దరు కూడా మానుకోటసీటు కోసం చేసిన ప్రయత్నం సఫలం అయ్యేఅవకాశం కన్పించడంలేదు. ఈఇద్దరు రాహుల్ గాంధీకి అతి దగ్గర కాని ఎవ్వరో అడ్డుపడటంవల్లనే ఈసీటు దక్కడంలేదని, ఐనా ఇంకా తీవ్రంగానే తుదివరకు తమ ప్రయత్నాలను మాత్రం సీరియస్‌గానే కొనసాగిస్తున్నారు. చివరిక్షణంలో అదిష్టానం ఏమైనా మనుసుమార్చుకుంటే తప్ప సీటుసాద్యం కాకపోవచ్చు.

## ప్రజాసమస్యలపై నిరంతరం శ్రమించే పార్టీనే గెలిపించాలి




గార్ల, అక్టోబర్20 ప్రభాతవార్త:

ఒకపార్టితో గెలిచి స్వలాభంకోసం అధికార పార్టిలోకి పార్టిలు మారే వారి, ప్రజాసమస్యలపై అవగాహన కలిగి నిరంతరం ప్రజల మద్యన ఉంటే ప్రజలకోసం నిరంతరం శ్రమించే పార్టి వ్యక్తులనే గెలిపించుకోవాలని తెలంగాణ వైఎస్సార్ పార్టి నియోజకవర్గ నాయకురాలు, జిల్లా అద్యక్షురాలు బాణోత్ సుజాత మంగిలాల్ అన్నారు. రానున్న అసెంబ్లి ఎన్నికలలో భాగంగా శుక్రవారం ఆమే పార్టి నాయకులు, అభిమానులతో కలిసి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజాసమస్యలను తెలుసుకున్నారు. తొలుత మండల కేంద్రంలో పోస్టఆఫీస్ కార్యాలయం బజార్‌లోని పార్టి నూతన కార్యాలయాన్ని ఆమే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్బంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమే మాట్లాడుతు అన్ని ఉన్నా అల్లుడి నెత్తినశని అన్నచందంగా ఇల్లందు నియోజకవర్గంలో అన్ని వనరులున్నా గత పదేళ్ళలో అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఉద్యోగాల భర్తి లేక చదువుకున్న యువత వేలరూపాయలు ఖర్చుపెట్టుకొని కోచింగ్‌లు, ప్రిపేర్ అవుతుండగా ఉద్యోగాల ప్రకటనలకే పరిమితమై పూర్తిచేయక నిరాశలో నిరుద్యోగులు దిగాలు పడుతున్నారని ఆవేధ వ్యక్తం చేశారు. నిరుపేద అభివృద్ధి కోసం, పేదలకు ఇంధిరమ్మ పేరుతో ఇండ్లు నిర్మించి వారి సొంతింటి కల నెరవేర్చిన ఘనత వైఎస్సార్ ప్రభుత్వానిదేనన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సకల జనుల భద్రత, ప్రజాసంక్షేమ తెలంగాణ నిర్మాణ ధ్యేయంగా మేము మందుకు సాగుతున్నామన్నారు. దేశంలోనే మొదటిసారిగా రైతులకు ఉచితవిద్యుత్ అందించిన మహానేత రాజశేఖరెడ్డి, రైతురుణమాఫి, విద్యార్థులకు ఉచితంగా ఉన్నతవిద్య, రియాంబర్స్‌మెంట్, షాలర్‌షిప్, నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తి, ఆదివాసీబిడ్డలకు పోడుపట్టాలు అందించిన, పేదవాడికి కార్పోరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చి అమలు చేసి రాష్ట్రప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిన ప్రజాసంక్షేమానికి నిలువెత్తు రూపం రాజశేఖరరెడ్డి అన్నారు. మోసపూరిత మాటలు నమ్మరాదని ప్రజాక్షేమం కోసం పాటుపడిన పార్టి వైఎస్సార్‌టిపిని నియోజకవర్గంలో గెలువుంచుకోవాలని, ఆపార్టి తరుపున నియోజకవర్గంలో నిలబడే అవకాశం కల్పిస్తుందని, అందుకు ప్రజలు వైఎస్సార్‌టిపి పార్టిని గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వినర్ మాళోత్ భానునాయక్, నాయకులు అజ్మిర బాలాజీ, పాప, బూర్క కాంతారావు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులున్నారు.

## 27న సర్వసభ్య సమావేశం

మరిపెడ, అక్టోబర్20, ప్రభాతవార్త

ఈ నెల 27న మరిపెడ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఉదయం 10గంటలకు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు గుగులోతు అరుణ అధ్యక్షతన నిర్వహించినున్నట్లు ఎంపిడివో దన్‌సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు మూడు నెలల నివేదికలతో సకాలంలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశానికి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముఖ్య అతిధిగా హాజరవుతారని తెలిపారు.

## ఆయుర్వేద వైద్యశిబిరం



కురవి, అక్టోబర్20, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఆరోగ్యఉపకేంద్రంలో శుక్రవారం ఆయుర్వేద వైద్యశిభిరం నిర్వహించినట్లు ఆయుర్వేద వైద్యురాలు వసుందరాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆయుర్వేద శిభిరానికి వచ్చిన పెషంట్‌లకు వారి వ్యాది వివరాలు తెలుసుకొని పలు ఆరోగ్య జాగ్రత్తలు చెప్పినట్లు తెలిపారు. అనంతరం వారికి అవసరమయ్యే మందులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నసీమా, సిబ్బంది అన్సారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు టీఎమ్మార్పీఎస్ మద్దతు

ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:



రానున్న ఎన్నికల్లో బీఆఎఆర్‌స్‌కు తెలంగాణ ఎమ్మార్పీఎస్ మద్దతు ప్రకటిస్తుందని తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుకరాజు పేర్కొన్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మేకల శాం పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లో జరిగిన సమావేశంలో మంత్రి తన్నీరుహరీశ్‌రావును కలసి బీఆర్ఎస్‌కు ఎన్నికల్లో మద్దతు ప్రకటిస్తుందని బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మాదిగలకు సంక్షేమ పథకాలను అందజేస్తామని ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు ప్రభుత్వం చేయూత నందిస్తుందని మంత్రి హరీశ్‌రావు మామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. రాష్టంలో అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ పార్టీనేని స్పష్టం చేసినట్లు అందుకూ మాదిగలు తమ ఓట్లను బీఆర్ఎస్‌కు వేయాలని కోరినట్లు తెలిపారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బిఆర్ఎస్,కాంగ్రెస్‌లకు ప్రజలు బుద్ధిచెప్పాలి



ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

ఈ ఎన్నికల్లో ప్రజలు బిఅర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు తగినబుద్ది చెప్పాలని గిరిజన మోర్చారాష్ట్రఅద్యక్షుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. మానుకోట నియోజకవర్గంలో ప్రజాఅశీర్వాదయాత్రలో బాగంలో శుక్రవారం మున్సిపాల్టీపరిలోని స్థానిక హనుమంతుని గడ్డ అర్టీసీ బస్టాండ్ వేణుగోపాలస్వామి గుడి ఏరియాలలో పాదయాత్ర చేపట్టారు .హుస్సేన్ నాయక్ నేరుగా ప్రజలవద్దకు పోయి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ఈ రాష్ట ప్రభుత్వం అవలబిస్తున్న ప్రజావ్యతిరే విదానాలనువివరిస్తూ ఈ ఎన్నికల్లో బిజెపిని అదరించాలని కోరారు. ఈ పాదయాత్రో మాదవపెద్ది శశివర్దన్‌రెడ్డి, బోయినపల్లి లక్ష్మన్‌రావు, శ్యాంసుందర్ శర్మ, ఎర్రంరెడ్డి సిద్దారెడ్డి, మానుకోట పట్టణ కార్యదర్శి పల్లెసందీప్, సిరికొండ సంపత్, సందీప్, పద్మావతి తదితరులు ఉన్నారు.

## బాబు ఆరోగ్యంపై అనంతాద్రిలో పూజలు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్20, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి ఆరోగ్యం క్షేమంగా ఉండాలని శుక్రవారం జిల్లా టిడిపి ఆధ్వర్యంలో జిల్లా పార్లమెంట్ సభ్యుడు కొండపల్లి రాంచందర్‌రావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడి మీద అక్రమ కేసులు కొట్టివేయబడి సుప్రింకోర్టులో నిర్దోశిగా బయటకు రావాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం బాబుపై అక్రమ కేసులు పెట్టి గత 41రోజులుగా రాజమండ్రి జైల్లో ఉంచడం వలన ఆరోగ్యం క్షీణించిందని అట్టి విషయాన్ని బయటకు రానివ్వకుండా చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగన్ సైకో పోకడలపై త్వరలో అక్కడి ప్రజలు తిరుగబడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సునితమంగిలాల్, ఎంపిటిసి కొండపల్లి రాంచంద్రమ్మ, నాయకులు వంకాయలపాటి రామారావు, దామోదర్, బాలు, కట్ల వెంకన్న, రాజేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతిదేవి అవతారంలో దుర్గామాత

మహబూబాబాద్, అక్టోబర్20, ప్రభాతవార్త



దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లాలోని గాంధీపురంలో శుక్రవారం అమ్మవారు సరస్వతిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా కొండపల్లి కరుణాకర్‌రెడ్డి–శ్రీలత దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు పలకలు, బలపాలు అందజేశారు. గాంధీపురం గ్రామస్థులను చల్లగా చూడాలని వేడుకున్నట్లు వారు తెలిపారు.

తొర్రూరు వార్త

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి : బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి

**అభ్యర్థి ఎవ్వరైనా గెలుపే లక్ష్యం**

**మండల కాంగ్రెస్‌లో**

**వర్గాలులేవు,ఏజెండా ఒక్కటే**

**కాంగ్రెస్‌ను గెలిపించుకోవడమే**



నెల్లికుదురు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

నూతనంగా పదువులు వచ్చినా పార్టీ నాయకులు పొంగిపోకుండా కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని,అభ్యర్థి ఎవ్వరైనా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ముందుగా పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేను గెలిపించుకుంటే, గెలిచిన పార్టీ ఎమ్మెల్యే గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, ఎంపిపి, జడ్పిటీసి,వార్డు ఇలా వేలాది మందికి వివిద శాఖల్లో పార్టీ శ్రేణులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్యేదని,అందుకే అందరం కలిసి కట్టుగా అభ్యర్థి ఎవ్వరనేది చూడకుండా పార్టీ బలపర్చిన అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి సైనికుల్లా పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి పిలుపునిచ్చారు.ఈ మేరకు మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్‌గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తన తాత,తండ్రి నుండి వచ్చిన వారసత్వం కాంగ్రెస్ జెండా అన్నారు. కానీ ఈమధ్య తాను బిఆర్ఎస్ పార్టీలోకి మారుతున్నట్లు వదంతులు పుట్టిస్తున్నారన్నారు, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.నా ఊపిరి ఉన్నంత వరకు తాత,తండ్రి నడిచిన కాంగ్రెస్ పార్టీయే నా ఏజెండా అన్నారు.చివరి నా ఊపిరి పోయిన తరువాత నాపై కప్పాల్సింది కాంగ్రెస్ జెండాయే అని మనస్సులోని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్టీ గెలుపుకోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీలో నూతనంగా పదవులు వరించిన వారికి మండల పార్టీ అధ్యక్షునితో కలిసి నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,వివిద గ్రామాల గ్రామ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత స్వచ్ఛంద సంస్థలో ఉద్యోగ అవకాశాలు

తొర్రూరు రూరల్, అక్టోబర్20, ప్రభాతవార్త

చేయూత స్వచ్ఛంద సేవాసంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు సంస్థ ఎండి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో హోటల్‌మెనేజ్‌మెంట్‌లో సెంట్రల్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ విభాగంలో 10పోస్టులు ఉన్నట్లు పెర్కొన్నారు. వీటికి ఏదైనా డిగ్రీ చదివి ఉండాలన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9912478200నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట సంస్థ కోఆర్డినేటర్ శ్రీదేవి, రాష్ట్ర కోఆర్డినేటర్ భాస్కరచారి, ప్రతినిధులు సురేష్, మహేష్, నాగరాజు, కార్తీక్ తదితరులు ఉన్నారు.

## అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు

తొర్రూరు రూరల్, అక్టోబర్20, ప్రభాతవార్త



అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని సోమారపు కుంటతండా, తులసితండాలలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి బాధ్యులపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులునిర్వహించి 2వేల లీటర్ల బెల్లం పానకాన్ని, 30లీటర్ల గుడుంబాను సీజ్‌చేసి బాధ్యులైన నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశామన్నారు. గుడుంబా కాచినా, సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారి సమాచారాన్ని అందించిన వారికి ప్రోత్సహకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఎస్సై జగదీష్, అరుణ, రాంజీనాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

పెద్దవంగర, అక్టోబర్20, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు గడపగడప తిరిగి కాంగ్రెస్‌పార్టీ ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుక్కుగూడలో జరిగిన విజయభేరి బహిరంగ సభలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలు ప్రవేశపెట్టిన ఆరు పథకాలు ప్రతి పేదవానికి అందుతాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క హామిని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. బిఆర్ఎస్ పాలనపై విసుగుచెందిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముత్యాల పూర్ణచందర్, గద్దల ఉప్పలయ్య, అనపురం శ్రీనివాస్, వినోద్, మండల మహిళ అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, మంజుల, యాకరాజు, వీరన్నయాదవ్, సత్తిరెడ్డి, పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

తొర్రూరు,అక్టోబర్ 20,ప్రభాతవార్త



రాబోయే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు బేడ బుడగ జంగాలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించి ప్రాధాన్యత ఇవ్వాలని ఆల్ ఇండియా బేడ బుడగ జంగం వెల్ఫేర్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండు కోరారు.ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ ఎస్సీ 59 కులాల్లో 3వ వంతు ఉన్న బేడ బుడగ జంగాల కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందలేదని,రాబోయే రోజుల్లో బేడ బుడగ జంగాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,ఎస్సీ లో మూడవ వంతు జనాభా కలిగి ఉన్న తమకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలని ఎస్సిలో మాల మాదిగ తర్వాత అత్యధిక జనాభా ఉన్న బేడ బుడగ జంగం కులస్తుల సమస్యలు పరిష్కరించే వారికి తమ మద్దతు ఉంటుందన్నారు.25 లక్షల జనాభా ఉన్న బేడ బుడగ జంగాలు ఇప్పటి వరకు ఒక్క ఎమ్మెల్యే,ఎంపీ లేకపోవడం బాధాకరమన్నారు.అట్టడుగులో ఉన్న బేడ బుడగ జంగాలను వెలికి తీసిన ఘనత జర్నలిస్టులకు దక్కిందన్నారు.బేడ బుడగ జంగాలను ప్రోత్సహించిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వార్డుల్లో సమస్యలు విలయతాండవం

**- ప్రజలకు తీరని కష్టాలు... అవకాశం ఇస్తే పోరాడుతా**

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కామేష్**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపల్ వార్డుల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, అవకాశం ఇస్తే పరిష్కారానికి కృషి చేస్తామని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ స్పష్టం చేశారు. మన కొత్తగూడెం – మన కామేష్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 1వ వార్డు, 2వ వార్డు, 3వ వార్డుల్లో కొనసాగింది. అనంతరం పర్యటనలో తిష్టవేసి ఉన్న సమస్యలను ప్రజల నుంచి తెలుసుకొని నమోదు చేసుకున్నారు. ఈసారి అవకాశం ఇస్తే ఖచ్చితంగా ప్రజలకు మేలు చేస్తామని, సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, శరత్, వినయ్, సోను, కోళ్లపుడి ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంలో ఎంపీ వద్దిరాజు

కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:

జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం మున్సిపాలిటీలోని పార్టీ కౌన్సిలర్లతో సమావేశమయ్యారు. మూడు గంటల సేపు చర్చించి ఎమ్మెల్యే వనమా విజయానికి అందరూ అంకితభావంతో కృషి చేయాలని, కలిసికట్టుగా ఐకమత్యంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ పాల్గొన్నారు.

## ఉచిత లేగదూడెల పంపిణీ : మహేష్ అగర్వాల్

ఇనుగుర్తి, అక్టోబర్ 20, ప్రభాతవార్త



మహలక్ష్మి గోశాల ఆధ్వర్యంలో మండలంలోని మండల్‌తండ గ్రామపంచాయతీ పరిధిలోని రైతులు 10మందికి ఉచిత లేగదూడెలను తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా ఇరువై లేగదూడెలను అందచేశారు.ఈ సందర్భంగా అగర్వాల్ మాట్లాడుతూ....రైతులు గోశాల ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న లేగదూడెలను వ్యవసాయం వినియోగించుకోవాలని,పశువుల పేడ,మూత్రము ద్వార సేంద్రీయ ఎరువులు తయారై వ్యవసాయంలో భూమిని సారవంతం చేయడానికి వినియోగపడ్తాయని,ఈ క్రమంలో దేశానికి అన్నంపెట్టె రైతన్నలకు వెన్నెముకగా నిలిచేందుగా గోశాల తరుపున ఉచితంగా లేగదూడెలను అందచేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దేవేందర్,గోశాల ప్రతినిధులు తిరుపతిరెడ్డి,రమేష్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్

ఇనుగుర్తి, అక్టోబర్ 20, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన భైరు శ్రీనివాస్‌ను నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ తెలిపారు.శుక్రవారం ఈ మేరకు నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్ మాట్లాడుతూ...తాను కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన పార్టీ ఈ పదవి ఇవ్వడం పట్ల తాను సంతోషంగా ఉన్నట్లు తెలిపారు.రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిశలు కృషిచేస్తామన్నారు.తన నియమకానికి సహకరించిన జిల్లా ప్రచార కోఆర్డినేటర్ భైరు అశోక్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్‌లతోపాటు మండల పార్టీ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

తొర్రూరు రూరల్, అక్టోబర్20, ప్రభాతవార్త

మండలంలోని వెలికట్ట గ్రామ శివారు పాలకేంద్రం సమీపంలో ఉన్న రెడ్డిహోటల్ నిర్వాహకుడు కె.వెంకట్‌రెడ్డి, బజాజ్‌షోరూం నిర్వాహకుడు కొణతం కోటిరెడ్డిల తండ్రి కొణతం జగ్గారెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి కర్నే సోమయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు, వార్డు సభ్యులు కంఠం దేవేందర్‌రాజు, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్‌లు సందర్శించి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పరామర్శించినవారిలో నాయకులు కర్నె మహేష్, కాంగ్రెస్ మండల యూత్ నాయకులు వీరమనేని రాజు, గ్రామ యూత్ అధ్యక్షుడు వీరవనేని రమేష్, వర్కింగ్ ప్రసిడెంట్ ఎద్దు కొమురెల్లి, సాయి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# పట్టుబట్టారు.. పనులు చేయించారు

### బతుకమ్మఘాట్‌పై యువకుల దృష్టి

**గూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించే బతుకమ్మ ఘాట్ వద్ద అవసరమైన సౌకర్యాలపై ధృష్టి సారించిన గ్రామ యువకులు తమదైన శైలిలో ముందుకు కదిలారు. దాతల సహ కారంతో అనుకున్న పనులు పూర్తి చేయించారు. సద్దుల బతుకమ్మ పండుగ రోజు బతుకమ్మ ఆడేందుకు వచ్చే మహిళలకు ఊరట కలిగించే దిశగా సఫలీకృతులు కాగలిగారు. మండలంలోని నాయకపల్లి గ్రామంలో బతుకమ్మఘాట్ వద్ద నెలకొని ఉన్న కొన్ని అసౌకర్యాలను తొలిగించే క్రమంలో చేపట్టాల్సిన పనుల గురించి ఎవరిపై ఆధారపడకుండా తామే రంగంలోకి దిగిన ఆ గ్రామ యువకులు కొందరు ముందుకొచ్చి తమ ఆలోచనను ఆచరణ రూపంలో పెట్టారు. గ్రామ చెరువుకట్ట పక్కనే గతంలో బతుకమ్మ విగ్రహాలు ఏర్పాటు చేసిన చోట ప్రతి యేటా ఉత్సవాలు నిర్వహిస్తువస్తున్నారు. అయితే రోడ్డుపై నుండి



చెరువు కట్ట ఎక్కడానికి, బతుకమ్మలను నీటిలో వదిలేందుకు చెరువులోకి దిగడానికి అను కూలంగా లేని పరిస్థితిలో మహిళలు పడుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు ఈసారి స్థానికులు ధృష్టి సారించారు. అయితే ఘాట్ అభివృద్ధి పనులు చేపట్టడానికి గ్రామపంచాయతి వారు నిధుల లేమి కారణం చూపడంతో ఆ పనులు ఎలాగైనా పూర్తి చేసుకోవాలనే సంకల్పంతో కొందరు గ్రామ యువకులు ఏకమై పనులకు ఉపక్రమించారు. కొందరి సహకారంతో పనులు చేపట్టి రెండు రోజులు రాత్రి పగలు శ్రమించి చెరువుకట్టపైకి ఎక్కేందుకు తాత్కాలిక రహదారి, చెరువులోకి దిగేందుకు మెట్ల నిర్మాణం పూర్తి చేయించారు. దీంతో బతుకమ్మఘాట్ వద్ద సౌకార్యలు కొంత మెరుగుపడ్డాయి. ఈ పనులు పూర్తి చేయించిన యువకులను గ్రామస్తులు పలువురు అభినం దించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న యువకులు కళ్యాణ్, శ్రీకాంత్‌గౌడ్‌లు మాట్లాడుతూ బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న సమస్యల కారణంగా ప్రతి సంవత్సరం మహిళలు సద్దుల బతుకమ్మ రోజు ఇబ్బంది పడుతున్న క్రమంలో ఈసారి ఎలాగైనాచెరువులోకి మెట్లు కట్టించాలని, మైదానాన్ని చదును చేయించి చెరువుకట్ట ఎక్కేందుకు దారి ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతి వారిని కోరినప్పటికీ ఆ పనులు చేపట్టేందుకు వారు నిధులు లేవని నిస్సహాయత వ్యక్తం చేసారని, దీంతో తామే ఒక నిర్ణయానికొచ్చి కొందరి సహ కారంతో ఆ పనులు పూర్తి చేయించామని తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలి

**కేసముద్రం రూరల్, అక్టోబర్20, ప్రభాతవార్త**

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కూతురు తేజస్విని, ఎంపిపి ఒలం చంద్రమోహన్ కోరారు. శుక్రవారం మండలంలోని కోరుకోండపల్లిలో బూత్‌స్థాయి సమావేశాన్ని నిర్వహించగా వారు మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికే రోల్‌మోడల్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దారన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేస్తూ శంకర్‌నాయక్‌ను మళ్లీ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో



జెడ్పిటిసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, నీలం దుర్గేష్, నజీర్‌అహ్మద్, కమటం శ్రీను, యాకుబ్‌రెడ్డి, కొముర‌య్య, హరినాయక్, వీరునాయక్, వీరస్వామి, సాయికృష్ణ, శ్రీనివాస్, బీరం రామ్మోహన్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, యాకమల్లు, దాసరి మధు, బూత్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రదీప్‌రెడ్డి



**గూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండ లంలోని దామ రవంచ గ్రామానికి చెందిన మాదవపెద్ది ప్రదీప్‌రెడ్డి నియామకమయ్యారు. ఈమేరకు జిల్లా కేంద్రంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఈ నియామక ప్రక్రియ చేపట్టినట్లు స్థానిక ఆ పార్టీ నాయకులు తెలిపారు. ప్రదీప్‌రెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా సన్మానించారు. గూడూరులోని యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రదీప్‌రెడ్డికి అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించగా దామరవంచ గ్రామానికి చెందిన పార్టీ నాయకులు కూడా పలువురు ఆయనను సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన నాయకులకు, తనకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన పార్టీ శ్రేణులకు ప్రదీప్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో ఎం రమేష్‌చందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చిట్టె వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, నరేష్‌రెడ్డి, శివకృష్ణలతో పాటు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**గూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని చిర్రకుంటతండాకు చెందిన దారావత్ లోక్యానాయక్ శుక్రవారం మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో పలువురు ఆ పార్టీ స్థానిక నాయకులు పరామర్శించారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు రమేష్‌నాయక్ రూ.3వేల ఆర్థికసాయం అందజేసారు.

## బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్న యువత

**కేసముద్రం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**



రాష్ట్రంలో తొమ్మిదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు ఆకర్శితులైన యువత బిఆర్ఎస్‌వైపే చూస్తున్నారని ఆపార్టీ యూత్ విభాగం పట్టణ కార్యదర్శి తరాల వీరేష్ అన్నారు. కేసముద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు, మహిళా సంక్షేమంతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కొరకు కెసిఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న క్రమంలో యువత బిఆర్ఎస్ పార్టీకే మద్దతు పలికేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో మానుకోట ప్రాంతం అభివృద్ధి చెందిన తీరే రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. మరోమారు శంకర్‌నాయక్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి సిఎం కెసిఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు.

## 108 వాహనం తనిఖీ

**కేసముద్రం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

మండలానికి చెందిన 108 అంబులెన్స్ వాహనాన్ని ఈఎంఈ మహేష్ శుక్రవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అంబులెన్స్ నిర్వహణకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. అందుబాటులో ఉన్న సామాగ్రి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సేవలందించడంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ప్రజలు 108 అంబులెన్స్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# గూడూరు వార్త



గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## 38 పోలింగ్ కేంద్రాలు సందర్శించిన డిప్యూటీ కలెక్టర్



**కొత్తగూడ అక్టోబర్ 20 ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మండలంలోని పోలింగ్ కేంద్రాలను ములుగు జిల్లా డిప్యూటి కలెక్టర్ వేణుగోపాల్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. మండలంలోని కొత్తగూడ, దొరవారివేంపల్లి, కర్ణగండి, జంగవానిగూడెం, ఎర్రవరం, ఎదుల్లపల్లి, సాధిరెడ్డిపల్లి, కోనాపురం, ఓటాయి, రేణ్యాతండా, ఎంచగూడెం, మొకాళ్ళపల్లి, పొగుళ్ళపల్లిలో, గోవింధాపురం, గుండం, తిమ్మాపూరం, మైలారం, గుంజేడు, కొత్తపల్లి, రౌతిగూడెం, ముస్మి, దుర్గారం, వేలుబెల్లి, చెరువుముందుతండా, పోలారం, కిష్టాపురం, బత్తులపల్లి, బక్కచింలపల్లి, ఈశ్వరగూడెం, గోపాలపురం, తాటువారివేంపల్లి, కార్లాయి గ్రామాలలో పర్యటించిన డిప్యుటీ కలెక్టర్ మొత్తం 38 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడ ఓటర్లు ఇబ్బది పడకుండా మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు తదితరల సౌకర్యాలు ఉండే విధంగా అన్ని ఉండాలని పోలింగ్ బూత్ అధికారులకు సూచించారు. ఆయన వెంట తహశీల్ధార్ రమాదేవి,ఆర్ఐ పరమేశ్వర్, జూనియర్ అసిస్టేంట్ పాపారావు, ఎఇఒ జక్కుల ఉదయ్, ఏఈ నరేష్ తదితరులు ఉన్నారు.

## సరస్వతిమాతగా దుర్గామాత



**గూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం దుర్గామాత సరస్వతీమాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈనెల 15 నుండి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతుండగా రోజుకో అవతారంతో అమ్మవారిని ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమాలతో భక్తులు పూజిస్తున్నారు. కాగా శుక్రవారం సరస్వతీమాతగా అమ్మవారిని అలంకరించి, ఆ అవతారానికి సంబంధించిన పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. స్థానిక శివాలయం, సాయిబాబా మందిరం, ప్రధాన రహదారిపై దుర్గా బేకరి వద్ద, అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు గ్రామాలలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కాగా శుక్రవారం ఆయా మండపాల వద్ద భక్తులు ఉత్సాహంగా సరస్వతిమాత పూజల్లో పాల్గొని అమ్మవారిని తనివితీరా దర్శించుకున్నారు.

# ప్రజల్లో ఆదరణలేని కాంగ్రెస్

**మొదటి పేజీ తరువాయి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకు వస్తున్నారని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం ముందుకు దూసుకెళుతుందన్నారు. అబద్దాల హామీతోని ప్రతి ఎన్నికల్లో రైతులకు రుణమాఫీ అని అన్నా కూడా తెలంగాణ ప్రజలు నమ్మలేదని, ఎటువంటి హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేర న్నారు. మీరు పాలించే రాష్ట్రాలలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసిఆర్‌కిట్టు, రైతు బంధు, రైతుబీమా, నిరంతర విద్యుత్తు, ఇలాంటి అద్భుతమై నటువంటి పథకాలు ఉన్నా యో అని



ప్రశ్నించారు. ఎన్ని అబద్దాలు చెప్పినా ఎన్ని ప్రచా రాలు చేసిన కాంగ్రెస్‌కు మాత్రం ఇప్పుడున్న సీట్లు కూడా నిలబెట్టుకోలేనటువంటి స్థితిలో ఉన్నారని అన్నారు.

# మొదటి దశ ఈవీఎం ర్యాండమైజేషన్ పూర్తి

**మొదటి పేజీ తరువాయి :**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండ మైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతి నిధులు సమక్షంలో చేపట్టామని అన్నారు. మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హార్డ్ కాపీలు, స్టాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల రపతి నిధులకు అందించా మని, నియోజకవర్గ కేంద్రం లో ఉన్న స్ట్రాంగ్ రూం తరళించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేస్తామని అన్నారు. హనుమకొండ జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 483 పోలింగ్ కేంద్రాలు ఉన్నా యని, మన జిల్లాలో



1034 బ్యాలెట్ యూనిట్లు , 800 కంట్రోల్ యూనిట్లు, 785 వివిప్యాట్ అందుబాటులో ఉన్నా యని అన్నారు. రెండు అసెంబ్లీ నియోజ కవర్గ పరిధిలో అవసరం ఉన్న బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లకు 25 శాతం, వివి ప్యాట్‌లు 40 శాతం అదనంగా కేటాయించడం జరుగు తుందని వీటిని కలిపి ర్యాండమైజేషన్ చేస్తామని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం పార దర్శంగా ర్యాండ మైజేషన్ చేశామని అన్నారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్‌డీవో రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో అక్రమంగా భవన నిర్మాణాలు

**సహకరిస్తున్న బల్దియా ఆర్ఐలు, బిఐలు**
**మాముళ్ల మత్తులో అధికారులు, సిబ్బంది**
**బాస్ ఆదేశాలు బేఖాతర్**
**గ్రేటర్‌లో జోరుగా వసూళ్ల దందా**
**పట్టించుకోని స్థానిక కార్పొరేటర్**

*ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరంలో రోజుకు రోజుకు అక్రమ నిర్మాణాలు జోరుగా సాగు తున్నాయి. బల్దియా కమిషనర్ షేక్ రిజ్వానా బాషా అవినీతికి తావు లేకుండా నగరాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు పోతు న్నప్పటికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆయన ఆదేశాలు ఏ మాత్రం లెక్కచేయని తీరు బల్దియా ఉద్యోగుల్లో కొట్టొచ్చినట్టుగా కన పడుతోంది. గత రెండు నెలలుగా బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో నగరంలోని





శిథిలావస్థలో భవనాలు, అలాగే బల్దియా ప్రాంత పరిధిలోని ఎఫ్‌టిఎల్ ముంపు ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవదనదని, అక్రమ నిర్మా ణాలకు అధికారులు అనుమతులు ఇవ్వవద్దని ఆదేశాలు జారీ చేశారు. కాని వాటిని సంబంధిత శాఖాధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా సంబంధిత శాఖాధికారుల అండదండలతో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ర, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ సహకారంతో విచ్చలవిడిగా భవన నిర్మాణాలు కొన సాగుతూనే ఉన్నాయి. ముఖ్యం గా 28వ డివిజన్‌లోని సాయి నగర్‌తో పాటు నగరంఒలని అనేక ముంపు ప్రాంతాల్లో ఎటువంటి అనుమతులు లేకఉండానే సిబ్బంది చేతివాటంతో చూస్తుండగానే బహుళ అంతస్తుల నిర్మాణాలు పూర్తి అవుతున్నాయి. దీనికి కారణం ఎసిపిలు, రెవెన్యూ ఆఫీసర్లు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల భవన యాజ మానులతో సిబ్బంది కుమ్మక్కై భవన నిర్మాణంను బట్టి ఇంటి నెంబర్‌కు ఓ రేటు, ఒకవేళ గ్రౌండ్‌తో పాటు మొదటి అంతస్తుకు అనుమతులు పొందినా బహుళ అంతస్తులు నిర్మా ణాలకు సిబ్బందికి మాముళ్లు ముడితేనే నిర్మా ణాలు చేపట్టే పరిస్థితులు బల్ ద్ియాలో నెలకొన్నాయి. ఇటీవల నిర్మాణాలకు అనుమతులు లేని ఎల్టిఎల్ ముంపు ప్రాంతమైన 28వ డివిజన్ సాయి నగర్‌లోని ఆదిత్య ఏజెన్సీ ఆస్ట్రాల్ గోదాం పక్కన ఉన్న స్థలంలో బల్దియా అధికారుల అండదండలు, స్థానిక కార్పొరేటర్ సహకారంతో ఓ ప్రముఖ వ్యాపార వేత్త నాలుగంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నాడు. గతంలో ఈ ముంపు ప్రాంతంలో చేపట్టిన భవన నిర్మా ణాలకు ఇంటినెంబర్లకు, బల్దియా సిబ్బంది నుంచి స్థానిక కార్పొరేటర్ వరకు పెద్ద మొత్తంలో వసూలు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బల్దియా పరిధిలో ఉన్న ఆ ప్రాంత అధికారులకు సిబ్బందికి పైసలు ఇస్తే చాలు నగరంలో ఎక్కడైనా ఏ ప్రాంతమైన కోర్టు వివాదాల్లో ఉన్న స్థలంలోనైనా సరే ఎటువంటి అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టవచ్చునని మరోసారి నిరూపించారు. ఇప్పటికైనా బల్దియా ఆదాయం పెంచేలా బల్దియా బాస్ చొరవ తీసుకుని నగరంలో జరుగుతున్న ఇలాంటి అక్రమ నిర్మాణాలను అరికట్టి సహకరిస్తున్న సంబంధిత



అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే మధ్యతరగతి ప్రజల కల కలగానే మిగిలి పోతుందని నగర ప్రజలు, ఇటు ప్రజా సంఘాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గుడుంబా స్థావరాలపై విస్తృతంగా దాడులు


*మరిపెడ, అక్టోబర్20, ప్రభాతవార్త*



మండలంలోని దంట్లకుంటతండా గ్రామపంచాయతీ పరిధిలో మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1500లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 50కేజీల నల్లబెల్లం, 5కేజీల పటిక, 20లీటర్ల గుడుంబా, మద్యం సిసాలను స్వాదీనపర్చుకొని అందుకు బాధ్యులపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎస్సైలు పవన్‌కుమార్, జీనత్‌కుమార్, తొర్రూరు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంట్రోల్‌రూమ్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



కలెక్టర్ సిక్తాపట్నాయక్ శుక్రవారం కలెక్టరేట్‌లో గల కంట్రోల్ రూమ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. టోల్ ఫ్రీ సీ విజిల్ పనితీరును పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంబంధిత ఫిర్యాదుల కొరకు కంట్రోలన రూమ్‌తో పాటు టోల్ ఫ్రీ నెంబర్ 18004251816 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజల 195 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సివిజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సివిజల్ యాప్లఓ లైవ్ వీడియో అప్లఓడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్ర స్థాయిలో చేరుకొని ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారని అన్నారు. సీ విజిల్ ఆప్ ద్వారా ఇప్పటి వరకు 39 ఫిర్యాదులు అందాయని అన్నారు.

## కేంద్ర సాయుధ పోలీసు బలగాల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించిన ఎస్పీ కిరణ్ ఖరే

**-ఎస్‌హెచ్‌ఓలు ప్రతి పోలీంగ్ సెంటర్‌ను సందర్శన చేసి, మౌళిక సదుపాయాలు, భద్రతా చర్యలు చేపట్టాలి**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత, పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించేలా పని చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి మిని పంక్షన్ హాల్‌ను సందర్శించి అక్కడ కేంద్ర సాయుధ పోలీసు బలగాల కోసం ఏర్పాటు చేసిన వసతి సదుపాయాలను పరిశీలించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎస్ఐలు, సిఐలు పోలీంగ్ కేంద్రాల సందర్శన చేసి, మౌళిక సదుపాయాలు, అప్రోచ్ రోడ్లు, ప్రహరీ, త్రాగునీరు, భద్రత తదితర అంశాలపై పున:పరిశీలన చేయాలన్నారు. ఎలక్షన్ కమీషన్ సూచించిన గైడ్‌లైన్స్ ప్రకారం విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతి పోలీంగ్ కేంద్రానికి ప్రాధాన్యత ఇవ్వాలని, గత చరిత్ర, ప్రస్తుత పరిస్థితులను అంచనా వేయాలని వేసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ వెల్లడించారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, భూపాలపల్లి సిఐ రామ్‌నర్సింహా రెడ్డి, ఎలక్షన్ సెల్ ఇన్స్‌పెక్టర్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.



